# జీవిత సభ్యత్వం

## 2011 ఏప్రిల్–మే లలో పంపిన వారి వివరాలు

| క్ర.సం | తేది | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1 | మే 2011 | రాధాకృష్ణమూర్తి, తెనాలి | 500.00 |
| 2 | మే 2011 | దివ్వెల వెంకట సుబ్బారావు,విజయవాడ | 1000.00 |
| 3 | మే 2011 | మెహెర్ దుర్గ * | 1000.00 |
| | | **మొత్తం** | **2500.00** |

* మెహెర్ దుర్గ గారు తమ పూర్తి అడ్రసు ఫోన్:99595 53218 కు తెలియజేయగలరు.

# జీవిత–వార్షిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/– (వెయ్యి రూపాయలు).
2. రెండు దఫాలుగా కూడా రూ.500/– చొప్పున చెల్లించవచ్చు.
3. జీవిత సభ్యత్వం చెల్లింపులపై వచ్చే వడ్డీని మాత్రమే పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించాలి. అయితే నేటి వరకు జీవిత సభ్యత్వంపై వచ్చిన వడ్డీని కూడా అసలు మొత్తానికే జమచేయడమైనది.
4. వార్షిక సభ్యత్వం రూ.100/– 6) బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు.

**మా అడ్రస్:** **ఎడిటర్,**
**మెహెర్‌బాబా,** గోదావరి గార్డెన్స్,
**బాబాస్ హౌస్, యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్ కాలనీ,**
**సికింద్రాబాద్–500 087, ఫోన్: 99595–53218.**

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.

RNI No. APTEL/2002/7310,
Postal Concession: R&D/RNP/HSE/789/2009-11, Dt.07-01-2009

# మెహెర్‌బాబా

అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక

సంపుటి :11 సంచిక: 2 హైదరాబాద్ 2011 జూన్ పేజీలు 40

**Please visit : www.srimeherbaba.com వార్షిక సభ్యత్వం : రూ.100/–**



# మెహెరాబాద్‌లో ప్రాక్‌పశ్చిమ స్వర్ణోత్సవాలు

## నవంబరు 2012లో

2012 నవంబరులో మెహెరాబాద్‌లో East West Gathering 50th Anniversary నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచార భోగట్టా. 1962లో పూనేలో మెహెర్‌బాబా ప్రాక్‌పశ్చిమ సమావేశాలు నిర్వహించిన సంగతి బాబా ప్రేమికులకు తెలుసు. ఈ సమావేశాలు జరిగి 50 సంవత్సరాలు నిండిన సందర్భంగా, ఆనాటి మధుర స్మృతులు స్మరించుకునేలా, 2012 నవంబరు 1నుండి 4 వరకూ ఓ నాలుగు రోజులపాటు ఈ సంబరాలు నిర్వహించనున్నారు. 1962 **East West Gathering**లో పాల్గొన్న బాబా ప్రేమికులు ఈ కార్యక్రమాల్లో ప్రత్యేకంగా పాల్గొని తమ అనుభవాలు వివరించాలని, ఒకవేళ వారు స్వయంగా పాల్గొనలేని పక్షంలో తమ తాలూకా వివరాలను రాసి పంపాలని, వాటిని ఒక పుస్తక రూపంలో ప్రచురించ తలపెట్టినట్లు తెలిపారు. భజనలు, ప్రసంగాలు, ఫిల్ము ప్రదర్శనలతో పలు విశేష సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు, వీటిలో పాల్గొనగోరు ఆసక్తిగల బాబా ప్రేమికులు తమ వివరాలను శ్రీగోకర్ణం శ్రీవాత్సవ, మెహెరాబాద్ హిల్సులైబ్రరీ,మెహెరాబాద్, ఫోన్–0241–2548473 పంప కోరుతున్నారు.

# శ్రీకాకుళం బాబా సెంటర్ స్వర్ణోత్సవాలు

## 2011 ఆగస్టు 13–14 తేదీలలో

శ్రీకాకుళం బాబా సెంటర్ స్వర్ణోత్సవాలు సందర్భంగా ఆగస్టు 13 ఉదయం 9 గంటల నుంచి 14 వ తేదీ సాయంత్రం 5 గంటల దాకా పెద్దఎత్తున ప్రేమిక సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు కార్యదర్శి శ్రీ రంగ ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మెహెర్‌బాబా సోదరుని కుమారుడు ధారా – ఆయన భార్య అమృత్ విచ్చేస్తున్నారని ఆయన తెలిపారు.

తెలుగునాట గల బాబా సెంటర్ల నుండి బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో ఈ సమ్మేళనంలో పాల్గొనాలని, ఇందుకు తగిన ఏర్పాట్లు చేపట్టడానికి వీలుగా తమ వివరాలను 20.7.2011 లోగా శ్రీ బి. యస్.వి. ప్రసాద్‌రావు – 98664 –11391, లేదా శ్రీ పి. భాస్కరరావు, ఫోన్ – 98491–50247 సంప్రదించవలసిందిగా ఆయన కోరారు.

### చదవండి – చదివించండి

మెహెర్‌బాబా మీ మిత్రులు – బంధువులకు బహుమతిగా అందించండి, చదవండి–చదివించండి. వార్షిక చెందా రూ.100/–, జీవిత సభ్యత్వం – 1000/–





### బాబా సందేశం

మౌనం రెండు రకాలు. 1.బాహ్యంగా– నోరు మెదపకుండా మౌనం పాటించడం. 2. ఆంతరంగికంగా– మనస్సును కట్టడి చేస్తూ మౌనం పాటించడం. పెదవులు మూసుకుని బాహ్య మౌనం పాటించడం తేలికైనదే. ఐతే, ఆంతరంగిక మౌనం చాలా కష్టం. ఆంతరంగిక మౌనంలో మనస్సును మౌనంగా ఉంచాలి. పెదవులు మూసేస్తే అది బాహ్య మౌనం అవుతుంది. మనస్సుకు కూడా ఒక నాలుక వుంటుంది. అది నిరంతరం ఎడతెరిపిలేకుండా మాట్లాడుతుంటుంది. కాబట్టి మనస్సు యొక్క పెదవులను గట్టిగా మూసివేయాలి. మనస్సుని మౌనంగా వుంచడమంటే, మనస్సుతో ఎలాంటి ఆలోచనలు చేయకుండా ఉండటమే. మనస్సుని ఆలోచింపనీయకుండా చేయడం లేదా మనస్సుని ఏదో ఒక విషయంపైనే కేంద్రీకరించడం చక్కని ఔషధం . **–మెహెర్‌బాబా**

**గౌరవ సంపాదకులు**
**మల్లాది కృష్ణానంద్**
**99595–53218,**
**krishnanandm@yahoo.com**
**malladisukku@gmail.com**

**వ్యవస్థాపకులు:**
**దశిక ప్రసాదరావు**
040-65699611
040-64542370

**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం.32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్–500 087
ఫోన్: 99595–53218

## లోపలి పేజీలలో...


| | | |
|---|---|---|
| 1. | సంపాదకీయం | 5 |
| 2. | 2011 జూలై 10 | 6–11 |
| 3. | మె ఖుదా హూ | 12–13 |
| 4. | మెహెర్‌బాబా మౌనంగానే | 14 |
| 5. | మెహెర్‌బాబా సందేశం | 15–19 |
| 6. | లార్డ్ మెహెర్ | 20–27 |
| 7. | నీ బాధ్యతల్ని నీవు విస్మరించరాదు | 28–30 |
| 8. | నూతన కార్యవర్గం | 31–32 |
| 9. | మెహెర్‌నాథ్ పర్యటన | 33–34 |
| 10. | ...విఘ్నాలు వుండవు | 35 |
| 11. | బాటసారులు | 36–37 |
| 12. | ప్రార్థనలు | 38–39 |


### మనవి

**మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.**

Please visit : www.srimeherbaba.com

# మెహెరస్థాన్ ధర్మశాల 6వ వార్షికోత్సవం

మెహెరస్థాన్ ధర్మశాల 6వ వార్షికోత్సవం సందర్భంగా 2011 జూలై 31 ఆదివారం ఉదయం 7.30 నుండి సాయంత్రం 6.30 దాకా అంతర్ దేశీయ ప్రేమిక సహవాస్ ఏర్పాటు చేసినట్లు శ్రీ వై.యస్. రావు తెలిపారు. మెహెరాబాద్ నుండి మెహెర్‌నాథ్ కల్చూరీతోపాటు మహారాష్ట్ర, ఉత్తరాంచల్, కర్నాటక, రాష్ట్రాలనుండి పలువురు బాబా ప్రేమికులు సూమారు 40 మంది ప్రత్యేక అతిధులుగా విచ్చేస్తున్నారని శ్రీ రావ్ తెలిపారు. కాగా విచ్చేసే ప్రేమికులందరి కోసం జూలై 30 నుండి బస, భోజన ఏర్పాట్లు చేశామని, కార్యక్రమంలో ప్రారంభం నుండి చివరిదాకా పాల్గొని అవతారుని ఆశీశ్శులు అందుకోవల్సిందిగా అయన కోరారు.

# కదిరి కేంద్రంలో సహవాస్

అనంతపురం జిల్లాలోని కదిరి **23.07.011** నుండి మూడు రోజుపాటు అవతార్ మెహెర్‌బాబా ప్రేమికుల సహవాస్ కార్యక్రం ఏర్పాటు చేసినట్లు ఆహ్వానం పంపారు.

## కొవ్వూరులో మౌన వార్షికోత్సవం

మౌన వార్షికోత్సవం సందర్భంగా మెహెర్‌స్థాన్‌కు వెళ్ళగోరేవారికి వీలుగా మెహెరస్థాన్, స్థానిక ధర్మశాలలో జూలై 9 వతేదీ నుండి తగిన ఏర్పాట్లు చేశామని కార్యదర్శి శ్రీ వై.ఎస్. రావు ఒక ప్రకటనలో తెలిపారు. బాబా ప్రేమికులు ఈ సౌలభ్యాన్ని వినియోగించుకోవాల్సిందిగా ఆయన కోరారు.

---

# పత్రిక రాకపోతే..,

మెహెర్‌బాబా పత్రికను ప్రతినెలా 19 లేదా 20 నెలలో హైదరాబాద్‌లో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీ నాటికి పత్రిక మీ ముంగిట వుంటుంది. ఐతే మీ అడ్రస్‌కు పోస్టులో పత్రిక 25 వ తేదీ తర్వాత కూడా రాకపోతే ఒకటి రెండు రోజులు వేచి చూసి మరో ప్రతిక కాపీ కోసం **శ్రీ యన్. మహేశ్వర్‌రావు 040- 27964050, 9441218841, శ్రీ కె.యస్.ఓంప్రకాశ్- ఫోన్- 94403-65640,** హైదరాబాద్‌లను సంప్రదించగలరు.

**ప్రతి నెలా 20వ తేదీ కల్లా** www.srimeherbaba.com **సందర్శించగలరు. మీ వార్షిక చందా సక్రమంగా చెల్లించండి. ఆ వివరాలు మీ అడ్రస్ స్లిప్‌పై స్పష్టంగా** వుంటుంది. గమనించగలరు.





సంపాదకీయం

# క్రొత్త మానవాళి కోసం...

యావత్తు ప్రపంచంలో క్రొత్త మానవాళి త్వరలో ఆవిర్భవిస్తుందని మెహెర్‌బాబా 1950వ దశకంలోనే ప్రకటించారు. వర్గ, వర్ణ, వివక్షలు తెలియని అపరమితమైన దైవీ ప్రేమ వల్ల, అవతారుని కృప ద్వారా ఇది సాధ్యమౌతుందని మెహెర్‌బాబా తన సందేశంలో పేర్కొన్నారు. క్రొత్త మానవాళి పరస్పర సహకారం, సహజీవనం అలవరచుకుంటారని, ఆధ్యాత్మిక జ్ఞానంతో జీవిత సత్యాలను వారు గ్రహిస్తారనీ, శాంతి - సౌఖ్యాలతో ఆనందమయ జీవితానికి వారు శ్రీకారం చుడతారని మెహెర్‌బాబా తన ప్రవచనాలలో పేర్కొన్నారు.

ఈనాడు మానవాళి ఆధ్యాత్మిక ఉన్నతిని ఆశిస్తోంది. ఇదంతా దైవీ ప్రణాళిక (DIVINE PLAN)లో అంతర్భాగం. అగమ్యగోచరంగా వున్న ఈనాటి మానవాళికి శాశ్వతమైన సత్యాన్ని అందించాలన్నదే దైవీ ప్రణాళికలో దాగివున్న సత్యం అని బాబా అన్నారు. నేడు అన్నింటా నెలకొన్న ఈ అనిశ్చిత స్థితికి కారణం, మానవాళిలో బలీయంగా నెలకొన్న అహంకారపూరిత స్వార్ధమే ప్రధానం అని మెహెర్‌బాబా స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ వ్యకిగత అహంకారంతో, మాయా మయ బంధనాల్లో చిక్కుకున్నారని బాబా తెలిపారు. జీవితం అంటే భిన్నత్వంలో ఏకత్వమే. ఆత్మస్తుతి - పరనింద విడనాడి, భగవదానుభూతి సాధనే జీవిత లక్ష్యం చేసుకోవాలని మెహెర్‌బాబా నేటి మానవాళికి హితవు చెప్పారు.

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికంగా ఆలోచించాలన్నారు. ఇందుకోసం ముందుగా మనస్సును నియంత్రించమన్నారు. "నేను - నాది" అనే భావన తొలగిపోవాలని సూచించారు. నూతన మానవాళి ఏర్పాటును ఆశించే వారందరూ మానవాళిని ఆధ్యాత్మిక పథం వైపు నడిపించాలన్నారు. ఆధ్యాత్మికత సాధించాలంటే, భౌతికంగా సర్దుకుపోయే అలవాటును కొంతమేరకైనా అలవరచుకోవాలి. ఆధ్యాత్మిక అనుభవం - అదొక దివ్యానుభూతి. అందుకు అవతారుని కృప ఎంతో అవసరం. అలాగే, మానవ హృదయాలలో అపరమితమైన **ప్రేమ** జనించాలి. మనస్సుని నియంత్రించుకుని కర్తవ్యం గుర్తించడం ద్వారా ప్రేమ జనిస్తుంది. దివ్య ప్రేమకు ఎలాంటి కట్టుబాట్లు ఉండవు. ఆలాంటి దివ్య ప్రేమతో నూతన మానవాళి ఒక క్రొత్త శకానికి శ్రీకారం త్వరలోనే చుడుతుందని మెహెర్‌బాబా తన ప్రవచనాలలో పలుమార్లు ప్రస్తావించారు.

ఐతే, 2011 జూలై 10 నాడు, మౌన వార్షికోత్సవం సందర్భంగా, ఆ క్రొత్త మానవాళి త్వరగా ఆవిర్భవింపజేయమని, యావన్మంది బాబా ప్రేమికులు, మౌనావతారుడైన మెహెర్‌బాబాను మనసారా వేడుకుందాం. మన వేడుకోలు ఆయన ఆలకిస్తాడని, ఫలప్రదం చేస్తాడని ఆశిద్దాం.

# 2011 జూలై 10

**-మల్లాది కృష్ణానంద్**



**మెహెర్‌బాబా** ప్రేమికులందరికీ 2011 జూలై 10 చాలా పవిత్రమైన రోజు.

జూలై 10 న బాబా ప్రేమికులందరూ బాబా నామం స్మరిస్తూ మౌనంగా వుంటారు.

చాలామంది బాబా ప్రేమికులు ఆ రోజున బాబా సమక్షంలో గడిపేలా, బాబా సమాధి వున్న అహ్మద్‌నగర్ జిల్లాలోని మెహెరాబాద్‌కు వెళ్తున్నారు. అలా వీలు కుదరనివారు, వారి వీలునుబట్టి జూలై 10వ తేదీన బాబా నామం తలుచుకుంటూ మౌనంగా వుండటానికి ప్రయత్నిస్తున్నారు. ఏతావాతా, కొన్నివేల మంది బాబా ప్రేమికులు ఆ రోజున కఠిన మౌనంలో వుంటారు. ఇది మెహెర్‌బాబా తన ప్రేమికులకు ఇచ్చిన ఆదేశంగా వారు భావిస్తున్నారు. మెహెర్‌బాబా 1925 జూలై 10వ తేది నుంచి మౌనంలో వున్నారు. అప్పటికి





బాబా వయస్సు 30 సంవత్సరాలు. మెహెర్‌బాబా 1894 ఫిబ్రవరి 25 న పూనేలో జన్మించారు. ఆ రోజుల్లో మెహెర్‌బాబా ఎదుటివారు సమ్మోహితులయ్యేలా చమత్కారంగా మాట్లాడేవారు. స్వయంగా డోలక్ వాయిస్తూ, అద్భుతంగా ఘజల్సు గానం చేసేవారు. అనర్గళంగా ఆయన చెప్పే అనేక ఆధ్యాత్మిక విషయాలు వినడానికి ఎందరో బాబా చుట్టూతా చేరి కూర్చుని శ్రద్ధగా ఆలకించేవారు.

ఐతే, 1925వ సంవత్సరం తొలినాళ్ళనుండీ, బాబా తన సన్నిహితులతో తరచు తాను త్వరలో మౌనం ప్రారంభించనున్నానని అనేకమార్లు ప్రకటించారు. బాబాచేసే ఈ ప్రకటనలోని మర్మం ఆయన శిష్యులకు ఏమీ బోధపడలేదు. ఒకసారి బాబా తన మౌనం గురించి చెప్తుంటే, బాబా నీవు మౌనంపాటిస్తే, నీవు నిత్యం చెప్తున్న అనేక ధర్మ సూక్ష్మాలు మాకెవరు చెప్తారు.

దయచేసి మౌనం పాటించవద్దని ఆయన శిష్యులు ప్రాధేయపడ్డారు.

అందుకు బాబా ... నేను బోధించుటకు రాలేదు. నేను మేల్కొల్పుటకు వచ్చానని ప్రకటించారు. **I have Come not to teach - But to Awaken -**

ఆ తర్వాత, తన మౌనం ప్రారంభదినాన్ని 1925 జూలై 10వ తేదీగా ముందుగానే ప్రకటించి, ఆనాటి నుండి బాబా కఠిన మౌనంలోనే వున్నారు.

1925 జూలై 10వ తేది శుక్రవారం అయ్యింది. ఆ రోజున బాబా ఉదయాన్నే 5 గంటలకల్లా స్నానాదికాలు పూర్తిచేసి మండలివారి బాగోగులు కనుక్కున్నారు.

బాబా మండలివారు ఏమనుకున్నారంటే, బాబా మౌనంలో వుంటున్నారు కాబట్టి తమని ఇక పట్టించుకోరులే అనుకున్నారు.

ఐతే వారి ఆలోచనలకు వ్యతిరేకంగా, బాబా ఎప్పటిలాగానే అందరినీ పేరుపేరున పలకరించారు. వారేంచేస్తున్నది వాకబు చేశారు. స్కూలు పిల్లల గురించి, టీచర్ల పాఠాల గురించి, పిల్లల ఆరోగ్యం, మండలివారికి అప్పచెప్పిన పనులు ఇలా ఒకటేమిటి నిత్యం బాబా వేసే ప్రశ్నల్లో ఎలాంటి మార్పులేదు.

మార్పు ఎటొచ్చీ ఈ వేళ బాబా మౌనంగా కాగితంపై రాసి అడిగారు.

ఇలా మొదలయిన అవతారుని మౌనం ఆయన భౌతిక శరీరం త్యాగం చేసేదాకా కొనసాగించారు. మౌనంగానే బాబా 13సార్లు విదేశీ ప్రయాణాలు చేశారు. భగవద్వచనం, సర్వం – శూన్యం, అనేక ప్రవచనాలు గ్రంథస్థం చేశారు. బాబా తన మౌనం గురించి పలు సందర్భాలలో ప్రస్తావిస్తూ.......నేనెప్పుడూ మౌనంగా లేను. మీ హృదయాంతరాలతో నేను నిరంతరం మాట్లాడుతూనే వున్నానన్నారు.



మెహెర్‌బాబాతో డా॥ సి.డి.దేశ్‌ముఖ్

## మెహెర్‌బాబాకు రెండుసార్లు కారు ప్రమాదాలు జరిగాయి

**మొదటిసారి**–అమెరికాలోని ఒక్లహోమా ప్రాంతంలో, రెండవసారి మహారాష్ట్రలోని సతారా (పూనే) దగ్గర ఘోర కారు ప్రమాదాలు జరిగాయి. ఈ భయంకర ప్రమాదంలో బాబా కాలికి, తుంటికి ఫ్రాక్చర్ అయ్యింది. బాబాకు ఆపరేషన్ చేయ్యాల్సివచ్చింది. ఆ అపరేషన్ సమయంలో కూడా బాబా తన మౌనం విడనాడ లేదు. అమితమైన బాధను మౌనంగా అనుభవించిన అవతారుడిని చూసి అటు అమెరికాలో, అలాగే మన దేశంలోని వైద్యులు అమితాశ్చర్యపడ్డారు. సాధారణ మానవులు మౌనంగా ఇంతటి బాధను భరించలేరని డాక్టర్లు అన్నారు. 1925 నుంచి 1954 దాకా బాబా అక్షరఫలకం సహాయంతో తన మౌనం కొనసాగించారు. ఆ తర్వాత, అక్షరఫలకం కూడా వదలి, కేవలం సంజ్ఞలతో తన సందేశాలు ఇచ్చారు.

బాబా మండలి సభ్యులు, మెహెర్‌బాబాకు అత్యంత సన్నిహితుడైన ఏరుచ్ జెస్సావాలా బాబా మౌనం గురించి ప్రస్తావిస్తూ, మండలి సభ్యులం కూడా బాబా మౌనం ఎప్పుడు





విరమిస్తారని తరచు అడుగుతుండేవారమన్నారు.

అయితే, 1954లో ఒకసారి ఇలానే అడిగేసరికి, అకస్మాత్తుగా నేనిక ఈ అక్షరఫలకం కూడా వుపయోగించనన్నారు. మేమయితే, బాబా మౌనవిరమణ చేయబోతున్నారేమో అనుకున్నాం. కాని అలా జరగలేదు.

బాబా అక్షరఫలకం వదలి తన మౌనాన్ని సంజ్ఞలతో కొనసాగించారు.

ఏరుచ్ ఇంకా ఏమంటారంటే, All He would say, refering to His silence, was, what a binding it is" but it was a binding with a purpose - for our sake.

ఐతే బాబా మౌనం ఎందుకు ప్రారంభించారు. ఎప్పుడు మౌన విరమణ చేస్తారు. ఇలా బాబా మౌనంకు సంబంధించి ఎందరో మెహెర్‌బాబానే నేరుగా ప్రశ్నించారు.

1930 దశకంలో బాబా విదేశీ పర్యటనలో కూడా ఎందరో విదేశీయులు, పత్రికా విలేఖర్లు తరచు తరచి తరచి బాబా మౌన విరమణ గురించి గుచ్చి గుచ్చి ప్రశ్నించారు. వీరందరి ప్రశ్నలకు సమాధానంగా బాబా ఇలా చెప్పారని మరో సందర్భంలో ఏరుచ్ అన్నారు.

**కోపం వచ్చినప్పుడు ఎందుకు అలా ఎదుటి వ్యక్తిపై గట్టిగా అరుస్తారు, అని బాబా మమ్మల్ని ప్రశ్నించారు. కోపం వచ్చినప్పుడు ఎదుట వ్యక్తి హృదయంలోనుంచి దూరమవుతాడు. కోపం పెరిగేకొద్దీ, ఆ వ్యక్తుల మధ్య దూరం పెరుగుతూపోతుంది. ప్రేమ కరవౌతుంది. అందుకే ఒకరిపై మరొకరు గట్టిగా వాదులాడుకుంటారన్నారు బాబా.**

**ఆదే మరో ఇద్దరు ప్రేమికులయితే ఎలా మాట్లాడుకుంటారు. మృదువుగా, సున్నితంగా వారి సంభాషణ వుంటుంది కదా అని బాబా అన్నారు.**

**వారిద్దరి మధ్య ప్రేమ పెరిగేకొద్దీ వారి మాటల్లో మృదుత్వం పెరుగుతుంది. ప్రేమ మరీ పెరిగితే వారి మధ్య మాటల అవసరమే తగ్గుతుంది అని బాబా వివరించారని బాబా మౌన విశిష్టతపై ఏరుచ్ క్లుప్తంగా ముగించారు.**

బాబా తన ప్రేమికులకు వారి శ్వాసకన్నా దగ్గరగా వుంటారని, వారి హృదయాలతో నేరుగా ఆయన నిరంతరం మాట్లాడుతూనే వుంటారని, బాబా మౌనంగా ఎప్పుడూలేరని ఏరుచ్ స్పష్టం చేశారు.

మెహెర్‌బాబా ఆంధ్రా పర్యటనలో జరిగిన ఒక సంఘటనను ఏరుచ్ ఇలా చెప్పారు.

# ఆంధ్రా పర్యటనలో .....

**మెహెర్‌బాబా ఆంధ్రా పర్యటనకై వచ్చినప్పటి సంఘటన ఇది.**

బాబా దర్శనార్ధం ఎందరో స్థానికులు బారులుతీరి వున్నారు. వారిలో కొందరికి తమ గోడు బాబాకు వినిపించుకోవాలని, కొందరికైతే బాబా మౌనం గురించి అడిగి తెలుసుకోవాలని, మౌనంపై బాబాని ప్రశ్నించాలని, ఆయన్ని ఇరుకున పెట్టాలని, ... ఇలా ఒక్కొక్కరికి ఒక్కో రీతి అన్నట్లు, బాబానుండి తగిన సమాధానం పొందాలన్నది వారి వారి ఆలోచనలున్నాయి. ఇదిలావుంటే, బాబా మాలో ఒకరి చేత మైకులో అనౌన్సు చేయించారు. అదేమనంటే, ఎవరికైతే సందేహాలు, సమస్యలు మరి ఇతర విషయాలు బాబాను అడగదల్చుకున్నారో, వారందరూ కూడా ఆ విషయాలన్నింటినీ ఒక కాగితంపై రాసి ఇవ్వమని విజ్ఞప్తి చేశాం. తమ ప్రశ్న లేదా సమస్యతోపాటు, వారి వారి పోస్టలు అడ్రస్సు కూడా ఇస్తే అందరికీ బాబా సమాధానాలు మెహెరాబాద్‌కు చేరుకోగానే పంపుతామని మైకులో అనౌన్సుమెంటు బాబా ఆదేశాలుగా చేశాం.

తెలుగువారు చైతన్యశీలురు కదా.... ఎందరో స్థానికులు తమ సమస్యలు, అనుమానాలు, ఇతరత్రా కాగితాలపై రాసి ఇచ్చారు. మా బృందంలోనేవున్న హమీర్‌పూర్ బాబా ప్రేమికుడు పుకార్‌జీకి, స్థానికులు బాబా కోసం ఇవ్వనున్న చీటీలు- కాగితాలు అందుకునే బాధ్యత బాబా అప్పగించారు. మేము మెహెరాజాద్‌కు తిరిగి వెళ్ళగానే, బాబా పుకార్‌జీని పిలిచి ఆంధ్రా పర్యటనలో అందుకున్న కాగితాలు తీసుకురమ్మనమన్నారు. సమాధానాలు పంపాలి కదా? మరి. పుకార్‌జీ బాబాతో ఏమన్నారో తెలుసాండి.... బాబా నా దగ్గర ఆంధ్రాలో అక్కడవారిచ్చిన కాగితాలు ఏమీ లేవని చెప్పాడు. ముందుగా చాలామంది వారి సమస్యలు రాసి, వారి అడ్రస్సులతో సహా ఇచ్చారు.

ఐతే, కొందరు కొన్ని గంటల్లో, మరికొందరు ఆ మర్నాడు వచ్చి వారిచ్చిన కాగితాలు తీసుకుని, మాకు సమాధానం బాబా నుండి దొరికిపోయిందని చెప్పి, ఎవరి కాగితాలు వారు తీసుకుని వెళ్ళిపోయారని, పుకార్‌జీ బాబాకు వినయంగా చెప్పాడు. ప్రస్తుతం తన దగ్గర ఆంధ్రా పర్యటనలో అక్కడివారిచ్చిన కాగితాలు ఏమీలేవన్నాడు...

బాబా కూడా ఏమీ ఎరుగనట్లు, ఓహో...అలాగా? అని నవ్వుతూ...మాకేసి క్రీగంట చూశారు. అవతారుడు ఎన్నడూ మౌనంగా లేడు. ఆయన నిరంతరం తన వారందరితో నేరుగా మాట్లాడుతునేవున్నాడని ఏరుచ్ బాబా మౌనంపై వివరించారు.

❀





# ఆలోచనలను అడ్డుకోవద్దు

**- శ్రీ ఎ.వి.రాఘవులు, విజయవాడ**

మెహెర్‌బాబా మౌనావతారుడు. మౌనంలో మెహెర్‌బాబా 13 సార్లు అనేక ప్రపంచ దేశాలలో పర్యటించారు.మన దేశంలో అన్ని ప్రాంతాలూ మెహెర్‌బాబా మౌనంలోనే పర్యటించారు.

మన తెలుగు రాష్ట్రంలో బాబా రెండు దఫాలు సందర్శించి ఎందరికో దర్శన, ఆలింగన భాగ్యం కల్పించారు. మౌనంగానే ఎన్నో సందేశాలు, ప్రవచనాలు తన ప్రేమికులకు బాబా అందజేశారు.

మెహెర్‌బాబా భౌతిక దేహ త్యాగం చేశాక అప్పటి బాబా ట్రస్టు చైర్మన్ సో. మణి జె. ఇరానీ ఒక సర్క్యులర్ పంపారు.

దాని సారాంశం ఏమంటే, బాబా మౌనంలోనే తన విశ్వకార్యక్రమాన్ని నిర్వహించారు... ఆయన ఈ సృష్టి కర్త.

మెహెర్‌బాబా మౌనం ప్రారంభించిన రోజైన జూలై 10 సందర్భంగా మెహెర్‌బాబా సూచనల మేరకు, బాబా ప్రేమికులందరం జూలై 9 అర్ధరాత్రి 12 గంటల నుండి జూలై 10 అర్ధరాత్రి 12 గంటల దాకా మౌనంగా వుందామని మనవి చేశారు.

మౌనం పాటించే విషయంలో మెహెర్‌బాబా తన ప్రేమికులనుద్దేశించి చాలా స్పష్టంగా ఇలా చెప్పారు.

మీరు మౌనంలో వుండగా మీ మనస్సు పరిపరివిధాల పరిభ్రమిస్తూ వుంటుంది. ఎన్నో ఆలోచనలు వస్తాయి. అలాంటి ఆలోచనలను అడ్డుకోవద్దు.

అయ్యో... అని బాధ పడొద్దు. ఆలోచనలను ఫ్రీగా రానీయండి. అలాగే పోనీయండి.

నా నామం తలుచుకోవడం మాత్రం మరిచి పోవద్దు అని బాబా అన్నారు.

అలాగే, మౌనంగా వున్న సమయంలో పొరపాటున మాట్లాడినా, ఫరవాలేదు. అయ్యో... మాట్లాడేశానే! అని బాధపడకుండా, తిరిగి మౌనం కొనసాగించండన్నారు.

---

"If you were to ask me why I do not speak, I would say I am not silent, and that I Speak more eloquently through gestures and the alphabet Board" - **MEHER BABA**

పునర్ముద్రణ

# మై ఖుదా హూ



–వాడ్రేవ్ రామారావ్

మెహెర్‌బాబా ఆంధ్రా పర్యటనలో భాగంగా ఏలూరులోని కట్టా సుబ్బారావు తోటలో ప్రజా దర్శనం ఇచ్చిన రోజులవి.

నేను, కొంతమంది స్నేహితులం కలకత్తా నుంచి బాబా దర్శనార్థం ఏలూరు వచ్చాం. అప్పటికి నాలుగు రోజులయింది. ప్రతిరోజూ మా బస నుండి కట్టా సుబ్బారావు తోటకు ఓ జట్కా బండిలో వెళ్ళి వస్తున్నాం. అప్పటికింకా ఆటోలు, రిక్షాలు లేవు. అలా రోజూ వెళ్తుంటే మమ్మల్ని గమనించిన మా జట్కావాలా, ఏముంది రోజూ కట్టా సుబ్బారావు తోటకు వెడుతున్నారని ఆసక్తిగా మమ్మల్ని అడిగాడు. యాధాలాపంగా, అక్కడకి భగవంతుడు, మెహెర్‌బాబా వచ్చారు. ఆయన దర్శనార్థం వెడుతున్నామని ఉన్నది ఉన్నట్లు చెప్పాం.

భగవంతుడు మానవరూపంలో వున్నాడంటేనే నమ్మలేని మా జట్కావాలా ఉన్నఫళంగా,





మమ్మల్ని తన బండి దిగి పొమ్మన్నాడు. తాను అక్కడకి రాలేనని తెగేసి చెప్పాడు.

హతవిధీ..

అతగాడిని ఎలాగో బ్రతిమలాడుకుని, తిరిగి బండిలో ఎక్కి బాబా దర్శన ప్రాంగణానికి చేరుకున్నాం.

ఆ దరిమిలా ఏలూరులో బాబా ప్రజా దర్శనం కార్యక్రమాలు ముగిసాక, జంగారెడ్డిగూడెంకు బయలుదేరారు. ఆ రోజున ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్ అదీ పూర్తయ్యాకనే కారులో ఏలూరు నుండి బయలుదేరాం. బాబా కారు వెనక్కాల మేం ఉన్నాం. మా కాన్వాయ్ వేగంగా 9వ నెంబరు జాతీయ రహదారిపై వెడుతోంది. సడన్‌గా, బాబా కారు జాతీయ రహదారికి ఒక ప్రక్కగా ఆగినాయి. మేం అందరం కారు దిగి బాబా ఉన్నచోటకు వెళ్ళాం. ఆ రోడ్డును ఆనుకుని కొన్ని పూరి గుడిసెలున్నాయి. ఆ గుడిసెలలో ఒకటి మా జట్కావాలాది వుంది. బాబా ఆ గుడిసె దగ్గరే ఆగారు. దూరంగా జట్కా వాని గుర్రం చెట్టుకు కట్టేసి వుంది. బాబా నేరుగా జట్కావాని గుడిసె దగ్గరకు వెళ్ళి, నాకు ఆకలిగా వుంది. ఏమైనా పెట్టించు అని అడిగారు. జట్కావాలా ఆశ్చర్యపోయాడు. ఆతనికి నోట మాట రావడం లేదు. తేరిపార చూస్తున్న జట్కావాలాతో ఏమిటి ఆలోచిస్తున్నావ్? అన్నారు.

మై ఖుదా హూ …అని బాబా తన అక్షరఫలకంపై రాశారు.

ఇసీలియే మై ఖుద్ ఆయా హూ అని తిరిగి అక్షరఫలకంపై రాసారు.

జట్కావాలా చలించిపోయాడు. ఆనందంతో బాబాకు పాదాభివందనం చేశాడు. ఇది నమ్మలేని నిజం. వాస్తవంగా మా కళ్ళెదుట జరిగింది. మేమూ నమ్మలేక పోయాం. మాకు జట్కావాలాతో జరిగిన విషయాలు మాకు తప్పించి మరొకరికి తెలియదు. ఇది కచ్చితంగా, మౌనావతారుని లీల. ఈ సంఘటన మా మదిలో చెరగని ముద్ర వేసింది.

---

"If you were to ask Me why I do not talk, I would say, perhaps for three reasons.

Firstly, I feel that through you all I am talking eternally.

Secondly, to relieve that boredom of talking incessantly through your forms, I keep silence in My personal physical form.

And thirdly, all talk in itself, is idle talk.

Lectures, messages, statements, discourses of any kind, spiritual or otherwise, imparted through utterances or writings are just idle talk when not acted upon or lived upto".

**-MEHER BABA**

# మెహెర్‌బాబా మౌనంగానే.. ..,

**శ్రీ ఎ.ఎస్.ఆచారి, విశాఖ**



మెహెర్‌బాబా మౌనంగానే మన మధ్యన ఉన్నారు. మౌనంగానే మనందరితో మాట్లాడుతున్నారని బాబా ప్రేమికులు శ్రీ ఎ.ఎస్.ఆచారి, విశాఖపట్నం తన అభిప్రాయంగా తెలియజేశారు. వీరు శ్రీ ఎ.వి. రాఘవులు, శ్రీ భిలాస్‌పూర్ రామారావ్, తదితరుల అంతేవాసి.

గత అవతారాల కాలంలో చేసిన బోధనలు, సందేశాలు మానవాళి పెడచెవిన పెట్టాయి. అందుకే తాను ఈ అవతార కాలంలో మౌనం పాటించానని మెహెర్ బాబా ప్రకటించారన్నారు. మెహెర్‌బాబా మౌనం చాలా శక్తివంతమైంది. ప్రగాఢమైందీను. బాబా వారి మౌన సంభాషణ ఇంకా కొనసాగుతోంది. ఆయన మాటలు వినాలనుకునేవారు మెహెర్‌బాబా చిత్రపటం ముందు క్షణకాలం నిల్చుంటే తప్పకుండా ఆయన మాటలు మనకు వినపడతాయి. ఏదైనా కష్టం వస్తే, బాబా చిత్రపటం ఎదుట నిల్చుని, మనస్సులోని మాట ఆయనకు చెప్పుకుంటే, ఉరట కలిగించే తగిన సమాధానం బాబా తప్పక ఇస్తారు.

నేను ఈ సలహాను బాబా ప్రేమికులు అయిన వారికీ, బాబా ప్రేమికులు కాని వారికీ అందరికీ చెప్తుంటాను. అనేకమంది, అనేకమార్లు నా మాటలతో నూటికి నూరుశాతం అంగీకరించారు. బాబావారి మాటలు తమకు ఎంతగానో ఉపశమనం కల్గించాయని వారు నాతో చెప్పారు. మెహెర్‌బాబా మౌనంగా మనందరితో నిత్యం, అనుక్షణం మాట్లాడుతున్నారు.

**"THINGS THAT ARE REAL ARE GIVEN AND RECEIVED IN SILENCE". -MEHER BABA**





# మౌన వార్షికోత్సవం సందర్భంగా

# మెహెర్‌బాబా సందేశం

**(డా.బి.కేశవరావు, విజయవాడ)**

మెహెరాబాద్‌లో 1943 మే 17,18 తేదీలలో మెహెర్‌బాబా కొంతమంది ప్రేమికుల్ని 12 గంటలపాటు కఠినమౌనం పాటించమని ఆదేశించారు.

ఈ మేరకు ముందుగా 1943 మే 15 నుండి 19 వరకూ మెహెరాబాద్‌లో ఒక సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి మన దేశంలోని పలు ప్రాంతాలనుండి 125 మంది బాబా ప్రేమికులు హాజరయ్యారు. వీరందరూ మే 15న ఆదివారం ఉదయం 6.30కల్లా సిద్ధమై బాబా ఎదుట హాజరయ్యారు.

1943 మే 15 నుండి జూన్ 14 దాకా బాబా తన ఆధ్యాత్మిక కార్యక్రమాల దృష్ట్యా చాలా ముఖ్యమైన రోజులన్నారు. ఈ నెల రోజులు తన ప్రేమికులందరూ తాను ప్రత్యేకంగా రూపొందించిన కొన్ని నియమాలను తు.చ. తప్పక పాటించాలన్నారు.ఇలా విచ్చేసిన ప్రేమికులందరికీ దిగువ మెహెరాబాద్‌లో బస ఏర్పాటుచేశారు. మే మాసం. మండుటెండాకాలం. ఎగువ మెహెరాబాద్‌లోని బాబా సమాధిలో బాబా రాత్రిపూట విశ్రాంతి తీసుకున్నారు.

ఈ ఐదురోజుల ప్రత్యేక సమావేశ సమయంలో ప్రేమికులకు ఒంటిపూట ఉపవాసంలాగా – మధ్యాహ్నం భోజనం,రాత్రిళ్ళు టీ మాత్రం ఇచ్చారు.

**మే 15 రాత్రి 7.30.**

బాబా సమాధి ప్రాంగణంలో ప్రేమికులందరూ బాబా సమక్షంలో హాజరయ్యారు.

బాబా వారందర్నీ ఉద్దేశించి ప్రసంగించారు.

ఆ ప్రసంగంలో ఎన్నో హాస్యపు జల్లులు కురిపించారు. అనేక ఆధ్యాత్మిక విషయాలు వినిపించారు. తన ప్రేమికులు చెప్పిన హాస్య కథనాలు, ఘజల్సు ఆలాపనలను ఆనందంగా బాబా ఆస్వాదించారు.

"I am never silent. I speak eternally. The voice that is heard deep within the soul is My voice. The voice of inspiration, of intuition, of guidence, through those who are receptive to this voice, I speak".

-MEHER BABA

మే 16, ఆదివారం, ఉదయం 10 గంటలకు బాబా సమక్షంలో సమావేశమైనప్పుడు **మౌనం** దాని విశిష్టతపై బాబా ఇలా చెప్పారు. ముందుగా, ప్రేమికులనందర్నీ తాను చెప్పబోయే విషయాలన్నింటినీ శ్రద్ధగా ఆలకించమన్నారు.

మే 18వ తేదీన 12 గంటలుపాటు మౌనం పాటించాలన్నారు. ఈ 12 గంటల మౌనం పన్నెండు వందల రోజులపాటు మౌనం పాటించడంతో సరిసమానమౌతుందని బాబా అన్నారు.

ఈ మౌనం రెండు రకాలన్నారు.

1. **బాహ్యంగా** - నోరు మెదపకుండా మౌనం పాటించడం.

2. **ఆంతరంగికంగా** - మనస్సును కట్టడి చేస్తూ మౌనం పాటించడం.

పెదవులు మూసుకుని బాహ్య మౌనం పాటించడం తేలికైనదే.

ఐతే, ఆంతరంగిక మౌనం చాలా కష్టమని బాబా అన్నారు.

తన ఉద్దేశ్యం ఏమిటో చెప్తూ, ఆంతరంగిక మౌనంలో మనస్సును 12 గంటలపాటు మౌనంగా ఉంచాలన్నారు.

నాలికతో మనం మాట్లాడతాం.

పెదవులు మూసేస్తే - అది బాహ్య మౌనం అవుతుంది.

మనస్సుకు కూడా ఒక నాలుక వుంటుంది. అది నిరంతరం ఎడతెరిపిలేకుండా మాట్లాడుతుంటుంది.

మనస్సు తన మానాన తాను అలా తన పనేదో చేసుకుపోతుంటే - మనస్సు మాట్లాడుతున్నట్లేనని బాబా అన్నారు.

కాబట్టి మనస్సు యొక్క పెదవులను గట్టిగా మూసివేయాలన్నారు బాబా.

12 గంటలపాటు మనస్సుని మౌనంగా వుంచడమంటే, మనస్సుతో ఎలాంటి ఆలోచనలు చేయకుండా ఉండటమే.

కానీ అది చెప్పినంత సులువైంది కాదని బాబా అంటూ - కేవలం 12 సెకండ్లు మనస్సును మౌనంగా ఉంచడం దుర్లభం అని అన్నారు. ఎవరైనా మనస్సుని 12 సెకండ్లు మౌనంగా ఉంచగల్గితే, వారు ఆధ్యాత్మికంగా ఎంతో ఉన్నతిని పొందినవారుగా అర్థం చెప్పుకోవచ్చని బాబా అన్నారు.

మీలో చాలామందికి అప్పుడప్పుడు క్షణకాలం స్తంభించినట్లౌతుంటుంది.

ఐతే అది మనస్సుని నియంత్రించినట్లు కాదన్నారు.

మనస్సుని ఆలోచింపనీయకుండా చేయడం లేదా మనస్సుని ఏదో ఒక విషయంపైనే కేంద్రీకరించడం - ఈ రెండూ ఒక్కటేనన్నారు.





మనస్సులో ఎలాంటి ఆలోచనలు రాకుండా నియంత్రించడం కష్టమైతే, ఏదేని ఒక లక్ష్యంవైపు మనస్సుని లగ్నంచేయడం చక్కని ఔషధం అని బాబా సూచించారు.

నేను చెప్పినట్లు చేయండి. అందువల్ల మీకు మంచి జ్ఞానం, నా భవిష్యత్ కార్యక్రమాల్లో మీరెలా పనిచేయాలనే విషయం బోధపడుతుందన్నారు. .

కాబట్టి రేపు అంటే - మే 17న, ఆ మర్నాడు - మే 18న నేను చెప్పినట్లు మౌనం పాటించమన్నారు.

**మే 17న బాహ్య మౌనం ప్రారంభించండి.**

ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల దాకా మౌనంలోనే ఉండమన్నారు. మౌన సమయంలో దూరం, దూరంగా, ఒక్కొక్కరి మధ్య ఆరేడు అడుగుల దూరంలో కూర్చోమని సూచించారు.

ఈ రాత్రికి నేను చెప్పే దివ్య ప్రణాళిక చార్టుపై ఏకాగ్రత ఉంచండి.

మనస్సులోకి మరెలాంటి ఆలోచనలను దరిరానీయకండి. ఒక భయంకర విపత్తు సమయంలో నిన్ను నీవు కాపాడుకోవడానికి ఎలా ప్రయత్నిస్తావ్ ?

అదేమాదిరిగా మీ మనస్సులోకి ఎలాంటి ఆలోచనలు రానీయకండి.

మనస్సును పలు దిక్కులకి పరిగెత్తనీయకండి.

నేను చెప్పే ఆ దివ్య ప్రణాళికను లక్ష్యంగా చేసుకోండి అని తిరిగి బాబా అన్నారు.

**మే 18న పాటించే మౌనంలో** - బాహ్య మౌనం - ఉదయం 7 గంటల నుంచి 8.30 దాకా చేపట్టమన్నారు.

ఆ తర్వాత ఆంతరంగిక మౌనం- ఉదయం 8.30 నుండి 11.30 దాకా, తిరిగి సాయంత్రం 3 నుండి 6 గంటలదాకా చేపట్టమన్నారు.

ఆంతరంగిక మౌనం కష్టమైనదేనంటూ,

మీరు కావాలనుకుంటే, ఎగువ మెహెరాబాద్‌లోని ఏదేని ఏకాంత ప్రదేశం ఎంపిక చేసుకుని అక్కడికి వెళ్ళండి.

ఈ అంతరంగిక మౌనం మునీశ్వరులు, యోగులు చేపట్టేలాంటి మౌనం ఏమాత్రం కాదని స్పష్టం చేశారు.

ఈ మౌనం మీ కోసం కూడా కాదని గమనించాలన్నారు.

ఈ మౌనం నా కోసం, నా ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఒక భాగమని బాబా అన్నారు.

మౌన సమయంలో మనస్సును నేను చెప్పినట్లు మీ ఏకాగ్రత నుండి తప్పించకుండా, మీ నిత్యకాలకృత్యాలకు హాజరుకావచ్చన్నారు.

ఈ రోజున బాహ్య మౌనం పాటించేటప్పుడు ఇంతక్రితం మాదిరి ఒకొరికొకరి మధ్య దూరం పాటించవలసిన పన్లేదన్నారు.

ఐతే, ఆంతరంగిక మౌన సమయంలో మాత్రం ఈ నియమం తు.చ. తప్పక పాటించాలన్నారు.

మే 18 ఇంత సంక్లిష్టమైనది కాబట్టే,

**ఈ రోజుని కర్‌బాలా the Night of slaughter గా పేర్కొన్నానని బాబా అన్నారు.**

మీరు చూస్తున్న ఈ ప్రపంచమంతా మీ మనస్సు వల్లనే ఏర్పడింది.

మీ మనస్సు నిరంతరం పనిచేస్తుంది కాబట్టే ఈ ప్రపంచం తన ఉనికిని ప్రదర్శిస్తోంది. ఒక్క క్షణం మీ మనస్సు ఆగితే, ఈ భౌతిక ప్రపంచపు ఉనికి కూడా ఆగిపోతుంది. మనస్సును నియంత్రించడంలో మీరు విజయం సాధించాలి.

మే 18న మీ మనస్సుతో జరిగే భీకర పోరాటంలో ఎవరు గెలుస్తారో చూద్దాం అని బాబా అన్నారు.

ఇదొక అరుదైన అవకాశం. తిరిగి మరల మరలా ఈ అవకాశం రాదని బాబా అన్నారు.

ఈ పోటీకి మీరెంత సిద్ధంగా వున్నారో వేచి చూద్దాం అని బాబా చమత్కరించారు.

ఆధ్యాత్మికంగా ఈ కార్యక్రమం ఎంతో ప్రధానమైంది, విశిష్టమైందీను.

మే 18న– మీరు ఒక్కరోజు చేపట్టే ఈ మౌనం 50 సంవత్సరాలపాటు మునీశ్వర్లు, సాధువులు నియమ నిష్టలతో చేపట్టే ఉపవాసం, తపస్సుతో సమానం అని బాబా అన్నారు.

ఈ యుగావతారుడే తన విశ్వ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనేలా మిమ్ములను కోరుతున్నాడని మీరు గమనించాలని బాబా అన్నారు.

మీరందరూ ఆధ్యాత్మికంగా ఉన్నతస్థితిని పొందడానికి అవతారుడు జరిపే సర్వోత్తమమైన కార్యక్రమం ఇదని బాబా సూచించారు.

ఈ మహత్తర కార్యక్రమాన్ని ప్రేమతో చేపట్టండి. ఓడిపోతామేమోనన్న భయం వద్దు.

మనస్సాక్షిగా ఈ కార్యక్రమం చేపట్టండి. ఓటమి మీ దరిరాదని బాబా భరోసా ఇచ్చారు.

**ఒక్క విషయం – ఈ పనిని నా కోసం, మీ చేత, నేనే చేయిస్తున్నాను.**

అందుకు పూర్తి బాధ్యత నేను తీసుకుంటాను.

చివరాఖరున వచ్చే జయాపజయ ఫలితాలపై మీరే మాత్రం బాధ్యులుకారు.

మీకు మీరుగా ఈ కార్యక్రమ బాధ్యత చేపడితే, ఇది ఎంతో శ్రమతో కూడుకున్నది.

ప్రధానంగా, ఈ మౌన కార్యక్రమం బాబా పనిగా భావించండి.

మీ వ్యక్తిగత ఆధ్యాత్మిక కార్యక్రమంగా భావించవద్దని బాబా తన ప్రేమికులను హెచ్చరించారు.

ఆ తర్వాత, 1943 మే 17న భగవద్వచనం -GOD SPEAKS గ్రంథంలోని– చాప్టర్ 9, 10లలో వివరించిన దివ్య ప్రణాళిక– DIVINE THEME CHART గురించి





సవివరంగా బాబా తెలియజేశారు.

మే 18న ప్రేమికులు చేపట్టే ఆంతరంగిక మౌనంలో ఈ DIVINE THEME CHART పైన ఏకాగ్రత చూపాలన్నారు.

ఐతే, దివ్య ప్రణాళికపైనే దృష్టి కేంద్రీకరించినా ఎన్నో ఇతర ఆలోచనలు వస్తూనేవుంటాయి.

అలాంటప్పుడు మీరేం చేయగలరు?

భయపడకండి..

అలోచనా తరంగాలు వస్తుంటే భయంతో కాకుండా, బాబా ఎడల ప్రేమతో ప్రయత్నించండి.

ఒకవేళ ఇలాంటి అన్య ఆలోచనలతో మరింతగా సతమతమవుతుంటే– ఈ అంతరంగిక మౌనంలో ఓడిపోయామని నిరాశ వద్దు.

నేను ముందుగానే చెప్పాను...

మీ మనస్సును ఎలాంటి ఆలోచనలు లేకుండా కనీసం 12 సెకండ్లు కూడా స్తంభింపలేరు. ఆ విషయం నాకు తెలుసు.

కాబట్టి, ఏకాగ్రతతో దివ్య ప్రణాళికపై దృష్టి సారించి ఆంతరంగిక మౌనం ప్రారంభించండి.

మీరు ఏ మేరకు విజయం సాధించారన్నది నాకు వదిలిపెట్టండని బాబా తన ప్రేమికులకు హితవు చెప్పారు.

ఇదంతా ఆరు దశాబ్దాల క్రితం నాటి విషయం. అవతారుని ఆదేశానుసారం మౌనం చేపట్టిన ఆనాటి బాబా ప్రేమికులు ఎంతో ధన్యులు.

**కాగా,** రాబోయే జూలై 10న మౌన వార్షికోత్సవం నాడు బాబా ప్రేమికులందరూ, బాబా సూచించిన విధంగా – బాహ్య మౌనం.. అలాగే, ఆంతరంగిక మౌనం పాటించి అవతారుని ఆశీస్సులు అందుకోవాలని ఆశిద్దాం. బాబా ప్రేమికులందరికీ మౌన వార్షికోత్సవ శుభాకాంక్షలు. ❀

* God has been everlastingly working in silence, unobserved, unheard, except by those who experience His infinite silence.
* Drown all sound in My silence to hear my word...
* Come prepared to receive not so much of my words, but of my silence.

-MEHER BABA



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ

*(గత సంచిక తరువాయి)*

టోకా వాతావరణం చాలా మందికి పడలేదు.

ఎప్పుడూ ఎవరోఒకరికి నలతగా వుంటోంది. దీనితో ఆస్థాన డాక్టరు కర్మాలే గారికి చేతినిండా పనే. ఆయన స్థానంలో ఓ కొత్త డాక్టరును వేశారు. ఆయన పేరు డాక్టరు సాథే. అహ్మద్‌నగర్ నుంచి వచ్చేవాడు. ఒకసారి మూడు రోజులు రాలేదు. వర్షాలతో రోడ్లు జలమయమై రాకపోకలు స్థంభించాయి. దాంతో రాలేక పోయారు.

డాక్టరు గారు రాలేదు. జ్వరాలు రావటం మామూలేగా. అదే జరిగింది. ఐదుగురు పిల్లలకి జ్వరం వచ్చింది. కొంతమంది ముసలివారికి సుస్తీ చేసింది.

డాక్టరులేని లోటు బాబా తీర్చారు. థర్మామీటరుతో టెంపరేచరు చూశారు. నాడి పరీక్ష చేశారు. మందులు ఏం వేసుకోవాలో చెప్పారు. మందులు వచ్చాక స్వయంగా ఇచ్చారు. ఈ రోగిష్టివాళ్ళను దూరంగా ఉంచి ఎవర్నీ కలవనీయకండి అని చెప్పి స్వయంగా వాళ్ళ దగ్గర గ్లాసులు, పళ్ళాలు కడిగారు. సృష్టికర్తని కష్టాల్లో కూడా మనిషి మరచిపోవచ్చేమో కానీ , విధాత తన వారిని ఎప్పుడూ విస్మరించడు. తానే వారి పాలిటి దైవం, తల్లీ, తండ్రీ అన్నీనూ. ఈ సంగతి తెలుసుకోవడానికి జీవితకాలం సరిపోదు. ఏ మాటకామాట చెప్పాలి, పరంధాముడు కనికరిస్తేనే ఆ సంగతి తెలిసి వచ్చేది.

ప్రాణదాత వచ్చి, నాడి చూస్తూ మందు ఇస్తే లేచి కూర్చోని ప్రాణి ఉంటుందా! వుండదు కదా! సరిగ్గా అదే జరిగింది, బాబావారి వైద్యంతో రెండు రోజుల్లోనే అందరూ కోలుకున్నారు. కరీంకి కూడా తగ్గింది.

ఇది అందర్నీ ఆశ్చర్యం కలిగించింది. ఎందుకంటే, ఇతగాడికి జ్వరం బాగా ఉధృతంగా వచ్చింది. అయినా సరే బాబాగారు పట్టించుకొన్నట్టు కనబడలేదు సరికదా, ప్రేమాశ్రమంలో ఎప్పటిలానే పనిచేయాల్సిందేనన్నారు.

ఇదేమి శిక్ష అని కొందరనుకుంటే, ఇదీ అతని మేలు కోసమే కాబోలు అనుకొన్నారు ఇంకొందరు. ఎడ్కే మాస్టారు టోకా వచ్చి రెండు వారాలు అవుతోంది. ఎక్కడ చూసినా ఆయనే. తెగ తిరుగుతున్నాడు. నీ పని ఇలా వుందా ? ఇప్పుడేమి చేస్తావ్ అన్నట్లు



కాళ్ళు వొరిసాయి. వొరిసిన చోట పుండు అయింది. ఆ పుండుకి చీము పట్టింది. నడవలేని పరిస్థితి. ఎడ్కే గారిని చూసి జాలివేసింది మాసాగారికి. బాధపడకయ్యా తగ్గిపోతుంది. అప్పటి దాకా నేనున్నానుగా, నా వీపున ఎక్కించుకుని తీసుకువెళ్తానన్నాడు. అంతపనీ చేశాడు. డాక్టరు సాథే గారు మందు ఇస్తున్నారు. అయినా పుండు నయం కాలేదు. ఇక లాభం లేదు, పుండు అయిన మేర కాలు తీసేయాల్సిందే అని డాక్టరు గారు స్పష్టం చేశారు. పాపం మాస్టారు దు:ఖం ఆపుకోలేకపోయాడు. భోరుమన్నాడు. అయితే సూది మందు కాకపోతే కత్తి మందు అనుకొనే డాక్టరు గారు ఆపరేషన్‌కి తేదీ నిర్ధారించారు. నగర్ తీసుకువెళ్తాను. అక్కడే చేస్తానాపరేషన్ అన్నారు. సానుభూతి, ధైర్యం రంగరించి ఇచ్చారు మండలివారు. ఎడ్కే మనసు దిటవు చేసుకొన్నాడు.

ఆపరేషన్ రోజునాడు డాక్టరు గారు టోకా వచ్చారు. ఏదీ ఒకసారి పరీక్షచేయనీ అని పుండు పరీక్షించారు.

అదే సమయమున బాబా గారు వచ్చారక్కడికి. మందులు ఏమి వాడావ్ అని సాథేని అడిగారు. ఎదురుగా ఒక మూల లోషన్ కనిపించింది. ఆ మందుని పుండుపై వాడావా అని ప్రశ్నించారు. అబ్బే! లేదు అన్నాడు డాక్టరు గారు. అయితే ఆ సీసా ఇలా పట్టుకు రండి అన్నారు. మండలివారు సీసాని బాబాకి ఇచ్చారు ఆయనేమో దాన్ని ఎడ్కే చేతిలో పెట్టి ఈ మందునీళ్ళు పుండుపై చల్లు అన్నారు. శివాజ్ఞ అంటూ మాస్టారు బాబా చెప్పినట్టే చేసాడు. అంతే మర్నాటికి పుండు మాయమయింది. ఆశ్చర్యం అందరివంతూ అయింది.

రాజు గారు తలుచుకుంటే దెబ్బలకు కొరతా అన్నది పాత సామెత. దేవుడు తలుచుకొంటే దెబ్బలు దబ్బున మాయమవుతాయన్నది కొత్త సామెత.

జూలై 29వ తేదీన నగర్ నుంచి రాయా, అన్నా నూటనాలుగు వచ్చారు.

బాబా టోకాకి మారాక వీళ్లిద్దరూ నగర్‌లోనే ఉండిపోయారు.

మళ్ళీ ఇన్ని రోజులకి బాబా దర్శన భాగ్యం కలిగింది.

ఈ వేళ మరో పెద్దమనిషి వచ్చాడు.

అతని పేరు గులాబ్ షా. చిరపరిచితమైన పేరే అందరికీ.

డిసెంబరు 1 నుండి బాబాకి దూరమయ్యాడు.

ఎందువల్ల అన్న ప్రశ్నకంటే వచ్చినందుకు సంతోషం అనుకొన్నారు మండలివారు.

ఆ సంతోషంతో క్రికెట్ ఆడారు కాసేపు.

సాయంత్రం మెర్డిత్ స్టార్ మహాశయుడు తన కవితలు బాబావారికి వినిపించాడు.

ఈ కవితల సంకలనం 'జ్వాలా బాణం' అనే పేరుతో ప్రచురణకి నోచుకొంది.

ఖాక్ సాహెబ్ గారు కూడా తమ కవితలను వినిపించారు.

బాబా వారిని స్తుతిస్తూ చేసిన రచనలు అవి.

అందరూ మెచ్చుకున్నారు.

కృతిభర్త చిరునవ్వు నవ్వారు.

ఆగష్టు 3వ తేదీన బాబావారు ఐదింటికే లేచారు.

ఎనిమిదింటికి పిల్లల్ని పిలిచారు.

బాబా పిలుపే మాకు మహాప్రసాదం అనుకొని, ఆ చిన్నవారు బిర బిరా పరుగున వచ్చారు. బాబా వారిని ముద్దాడారు.

కొత్త కోటు, కొత్త పుస్తకాలు, కొత్త పెన్సిళ్ళు ఇచ్చారు.

నా ఫొటోని తనివి తీరా చూడండి, తీరిక చిక్కినప్పుడల్లా అన్నట్లు తమ ఫొటో ప్రదానం చేశారు.

బాబావారి జీవితం – సందేశంపై వ్రాసిన పుస్తకాలని చేతిలో పెట్టారు.

పిల్లలకి ఇదొక అద్భుత వరం.

ఎందుకిచ్చారీ వరాన్ని? వర గ్రహీతలు ఆ ప్రశ్న వేయలేదు.

జవాబు తెలిసిన వర ప్రదాత పెదవి కదపలేదు.

అమూల్యమైన దైవీ బహుమానం చడీచప్పుడు లేకుండా లభిస్తుంది.

మౌనంగానే స్వీకరించి తరించు, అన్నది ఇందుకోసమే కావచ్చు.

రెండు రోజుల తరువాత అనూహ్యమైన సంఘటన జరిగింది.

బాబావారు ఎప్పటిలా తమ ఆసనంపై కూర్చొన్నారు.

పిల్లలు ఆయన చుట్టూ చేరారు.

మీకు ప్రత్యేక ప్రసాదమిస్తానీవేళ.

ఒక్కొక్కరేరండి అని బాబా వారన్నారు.

వెంటనే పిల్లలు వరుసలో నిలబడ్డారు. ఒక్కొక్కరే బాబావారి సమక్షానికి కదిలారు. 'ప్రసాదం' అందుకొన్నారు ఇంతకీ ఆ ప్రసాదం ఏమిటో తెలుసా పాఠకమహాశయా!





ఊహించగలరా!

ఒక్కొక్క కుర్రాడి ముడ్డిపై తన్నారు. అనుకోని ఆ ప్రసాదానికి ఉలిక్కిపడి తూలబోయి నిలదొక్కుకున్నారు.

ఇదొక కొత్త అనుభవం ప్రేమాశ్రమం పిల్లలకి. మెహెరాశ్రమం పిల్లలకి కూడా. బాబావారు వారిని ఎప్పుడూ చేత్తో కొట్టలేదు. ఇదే మొదటిసారి. బహుశా ఆఖరుసారి కూడా నేమో. ముమ్ముందు తెలుస్తుంది. మాటలకీ, ఊహలకీ అందవు బాబా మాటలు, చేతలు. బాబావారికి పాటలు ఇష్టమని మీకు తెలుసు కదా. బహుశా వాతావరణం తేలిక పరచటానికో ఏమో, చక్కని పాటలు గ్రామ ఫోనులో వినిపించాయి. ఎప్పటిలా అందరికీ ప్రసాదం దొరికింది. బాబావారి ప్రత్యేక ప్రసాదం ప్రత్యేకత కొద్ది రోజులకే తెలిసింది పిల్లల ప్రవర్తనలో, వాళ్ళ నడవడికలో చాలా మార్పు వచ్చి వాళ్ళు రోజూ ధ్యానం చేస్తున్నారు. కొంతమంది అయితే రాత్రి ఒంటిగంటకే లేచి కూర్చొని ధ్యానములోకి వెళుతున్నారు. కాసేపు ధ్యానం చేయండిరా అనో, ధ్యానంకి టైమ్ అయిందనో చెప్పాల్సి వచ్చేది ఒకప్పుడు. ఇప్పుడు అదేం లేదు. వాళ్లంతట వాళ్ళే ధ్యానం దీక్షగా చేస్తున్నారు. ఈ శ్రద్ధాసక్తులు పుష్కలంగా అందరి మదిలో కనిపించాయి. వాళ్ళల్లో ఇద్దరు ముగ్గురు ఆకతాయి పిల్లవాళ్ళు చేసే అల్లరి అంతా ఇంతా కాదు. బాబా ప్రసాద మహిమ వాళ్ళని మార్చేసింది. మండలివారు ఔరా ఏమి మార్పు అని అబ్బురపడ్డారు. బహుశా ఈ అరడజను మందిని త్వరలోనే ప్రేమాశ్రమానికి మారుస్తారు.

గుస్తాద్ గారి తమ్ముడు హోమీ హన్సోటియాకి బాబా గారంటే మంచి గురి. అయితే అన్న గారిలా బాబావారి సేవలో తరించాలని లేదు. ధ్యానం చేస్తే భగవంతుని త్వరగా చేరుకోవచ్చని అతని అభిప్రాయం. నీ భావన తప్పని కాని, సరైనదని కాని బాబావారు చెప్పలేదతనికి. ఎందుకంటే ఏదారిన వెళ్ళినా అందరూ నా దగ్గరకే వస్తారని కదా బాబావారు సెలవిచ్చింది. ఆగస్టు ఐదోతారీఖున అతనికో హితవాక్యం చెప్పారు. సద్గురువుకి సర్వార్పణ కాకపోతే జీవన్మరణాలనుంచి విముక్తి రాదు. పూజలు, పునస్కారాలు, వ్రతాలు, క్రతువులు అన్నీ సంకెళ్ళవంటివి. మహమ్మదీయ మతవిధానాలు నిర్దేశించే షరియా కూడా ఇటువంటిదే. మతం ఓ బందిఖానా. ఈ సంగతి గుర్తుంచుకో అన్నారు. ఆగష్టు 9 ఇరానీలకు ఉగాది. కొత్త సంవత్సరాది. ఆవేళ స్కూలుకు సెలవు ప్రకటించారు. పదిన్నరకి పిల్లలు బాబావారి పాదపూజ చేశారు. భక్తి శ్రద్ధలతో కాళ్ళు కడిగి, పూల అర్చన చేశారు. అందరి వంతూ అయ్యేసరికి మధ్యాహ్నమయింది. కాసేపు క్రికెట్టు ఆడాక భోజనానికి కూర్చొన్నారందరూ. పండుగ కదా, వన భోజనం ఏర్పాటు చేశారు. చెట్ల క్రింద పచ్చగడ్డిపై కూర్చొని బాబావారు వడ్డిస్తుంటే అందరూ హాయిగా భోజనం చేశారు. వాళ్ళ సహ పంక్తినే బాబావారు కూర్చొన్నారు. భోజనం చేయ లేదు. ఉపవాస దీక్షలో ఉన్నారు కదా. కాసేపు విశ్రాంతి తీసుకొన్నాక మళ్ళీ క్రికెట్‌కి రెడీ

అన్నారు పిల్లలు. సరే అన్నారు బాబా. మూడుగంటలకి ఆట మొదలయింది. ఆ మధ్యన క్రికెట్ ఆడుతుంటే బాబా మోకాలికి దెబ్బతగిలింది.

బ్యాటింగ్ చేస్తుంటే మోకాలినొప్పి పుడుతోంది. ప్రొద్దున పిల్లలు సరదా పడుతున్నారని నెప్పిగా వున్నా ఆడారు. ఇప్పుడు మాత్రం బ్యాటు పట్టుకోను. మీ ఆట చూస్తానన్నారు.

ఆ రాత్రి నాటకం వేశారు. బైదుల్, బువా సాహెబ్, ధాక్, దస్తూర్, మాసాజీ, నాదిర్షా, పెండూ, రావ్ సాహెబ్, మెహెర్జాన్‌పూర్, సుబ్బీన్ పాత్రధారులు. నామ్‌ధర్ కూడా ఓ పాత్ర వేశాడు. ఇతను ఇరాన్ దేశస్థుడు. ఫిబ్రవరిలో బాబా దగ్గరకి వచ్చి అప్పటి నుంచి ఇక్కడే ఉంటున్నాడు.

కాకా షాహనే కుటుంబం అంటే బాబాకి ఎంతో ఇష్టం. మీ కటుంబం బరువు బాధ్యత నాదేనన్నారు అప్పుడు షాహనేకి ఏడుగురు పిల్లలు. వాళ్ళందరికీ చదువు చెప్పిస్తున్నారు షాహనే పెద్దకొడుకు పేరు మోహన్. పట్టణం వెళ్ళి పెద్ద చదువులు చదువుకోవాలనుకుంటున్నాడు. ఇది తండ్రి సుతరాము ఇష్టం లేదు. కొడుకు మనసు మార్చలేకపోయాడు. హైస్కూలు పూర్తయ్యాక ఆర్నెల్లు మాతో ఆ గ్రామంలో ఉండమన్నాడు. సరేనన్నాడు మోహన్. ఖాళీగా కూర్చోకుండా స్కూల్లో పాఠాలు చెప్పాడు. ఈ ఆర్నెల్లలో కుర్రాడి మనస్సు మారుతుందేమోనని తండ్రి ఆశ. అది అడియాస అయింది. ఆర్నెల్ల గడువు నిండగానే ఇక నన్ను పోనీయి నాన్నా... కాలేజీలు తెరుస్తున్నారు ఒకటి రెండు రోజుల్లో, నేను కాలేజీలో చేరతాను అన్నాడు. కాకాకి ఏం చేయాలో పాలు పోలేదు.

బాబా దగ్గరకు వెళ్ళాడు, తన మనస్సులో మాట బయటపెట్టలేదు కాని బాబా వారే ఆ ప్రస్తావన తెచ్చారు. మోహన్ వెళ్ళటం బాబాకూ ఇష్టం లేదు. మోహన్ నాతో వుంటే, విశ్వఖ్యాతి లభిస్తుంది వాడికి అన్నారు. కొడుకు చెవిన బాబా మాట వేశాడు. కుర్రాడి మనస్సు కరగ లేదు. కాలేజీ దారిపట్టాడు. బాబాకి దూరమయ్యాడు. ఏడు వందల సంవత్సరాల వరకూ నన్ను మళ్ళీ చూడలేడు వీడు అని బాబా పాద్రీతో అన్నారు.

ఆగస్టు 11న అహమ్మద్‌నగర్ జిల్లా కలెక్టరు గారు ఆశ్రమానికి వచ్చారు. ఊరక రారు, మహనుభావులు అంటారు కదా. ఆ నానుడి కలెక్టరు గారి విషయంలోనూ వర్తిస్తుంది. ఆయన రాకకి కారణం మెరిడిత్ స్టార్ మహాశయుడు. ఈ బ్రిటీషు దేశస్తుడు వస్తూ వస్తూ వెంట భార్యని, వారసులనీ తీసుకు వచ్చారు. భోగ భాగ్యాలకి అలవాటుపడ్డ ఈ మగ్గురూ ఆశ్రమంలో సుఖంగా వుంటున్నారా అన్న ఆరా తీశాడు. వాళ్ళని కలిశాడు. వాళ్ళ ముఖాల్లో ఆనందం చూశాడు. ఆశ్రమంలో ఆధ్యాత్మిక వాతావరణం, వాళ్ళ సంతోషం కలెక్టరు గారిని ముగ్ధులను చేశాయి.

కలెక్టరుగారు వచ్చిన కాసేపటికి ఆఘా ఆలీ తండ్రి హాజీ మహమ్మద్ ప్రత్యక్షమయ్యాడు. ఇతని రాకకి కారణం జంషెడ్ అఫ్‌సేరి. ఈ కుర్రాడిని ఆశ్రమం నుంచి పంపేసిన





సంగతి పాఠకులకి గుర్తుంది కదా. అతగాడు బొంబాయి పోతూనే బాబాపై దుష్ప్రచారం మొదలెట్టాడు. టోకా ఆశ్రమంపై కల్లబొల్లి కబుర్లు చెప్పాడు.

మండలివాళ్ళు, టీచర్లు, ఇతర సిబ్బంది పిల్లలను హింసిస్తుంటే నేను చూశానన్నాడు. ఈ అభాండాలు బాబాని కదల్చలేదు. అసలు ఆయన పట్టించుకో లేదు. అఫ్‌సేరి నిర్వాకం విన్న వారికి నాలుగు నెలల క్రిందట బాబా అన్న మాట గుర్తుకు వచ్చింది. అఫ్‌సేరి పైకి కనిపిస్తున్నట్లు వుండడు. విశ్వాస ఘాతకుడవుతాడు, నాకు ద్రోహం చేస్తాడు అన్నారు. అది ఏప్రిల్ నాటి మాట. ఆగస్టు నాటికి నిజమని తెలిసింది.

ఈ వైనం తెలీని ఆఘా ఆలీ తండ్రి తన పట్టు వదల్లేదు. మావాడిని నాతో పంపాల్సిందేనన్నాడు. మళ్ళీ పంపుతాను వాడిని కొద్ది రోజులుపోయాక అన్నాడు. మండలివారు సహనం ప్రదర్శించారు. ఎంతో ఓపికగా చెప్పి చూశారు. మళ్ళీ నచ్చచెప్పారు. అతను బుర్ర అడ్డంగా ఊపగా రెండు రోజులు గడిచాయి. ఇక లాభంలేదని కొత్త ఎత్తువేశాడు. పిల్లవాడిని బాబా దగ్గరకి పంపేటప్పుడు హాజీ గారు ఓ కాగితంపై సంతకం పెట్టాడు. ఆ కాగితాన్ని బయటకు తీసి చూపించారు. చదువు మధ్యలో పిల్లవాడిని తీసుకు వెళ్ళకూడదు. ఒకవేళ తీసుకుపోతే అప్పటిదాకా పిల్లాడి చదువు సంధ్యలకి అయిన ఖర్చుని జమచేయాలి అని వ్రాసి వుంది. ఆ కాగితంపై మాకయిన ఖర్చు ఇచ్చేస్తే పిల్లాడిని తీసుకుపోవచ్చన్నారు మండలివారు. ఖంగు తిన్నాడు హాజీగారు. బాబా గారు డబ్బుకి ఎప్పుడూ విలువ ఇవ్వలేదు. అయినా డబ్బు ప్రస్తావన మండలివారు తేవటానికి కారణం హాజీ గారు రాజీకి వస్తారేమో, మంకుపట్టు వదులుతారేమోనన్న ఆశ. ఇది అడియాస అవుతుందనీ లేని పోని చిక్కులు తెస్తుందనీ అనుకుంటే, బహుశా ఈ ప్రతిపాదన చేసేవారు కాదేమో? చరిత్రలో ఇటువంటి మలుపులు ఎన్నో కనిపిస్తాయి. ఆ సంగతి ఇప్పుడు ఎందుకు కానీ, హాజీ గారు ఏమి చేశారో తెలుసా? మండలివారి ప్రశ్నకు బదులు ఇవ్వలేదు. టోకా నుంచి బయటకు వెళ్ళాడు. బొంబాయి వెళ్ళి పోతున్నాడనుకొన్నారు అందరూ. కానీ అతను అహమ్మద్‌నగర్‌కు వెళ్ళి పోలీసులకి ఫిర్యాదు చేశాడు. ఓప్రక్క వర్షాలతో సతమతమౌతున్న వారికి ఇదో కొత్త తలకాయ పోటు. బాబావారికి ఇదేమయినా పడితేనా! ఇదో అంతర్నాటకం. నా జగన్నాటకంలో అని చెప్పకనే చెప్పారు. అది ఎలా చేశారు అంటే, ఆవాళ్టి నుంచీ పిల్లలకి ఆధ్యాత్మిక పాఠాలు మొదలుపెట్టారు. జనవరి నుంచీ చెప్పని పాఠాలని ఇప్పుడు ఎందుకు చెప్తున్నట్లు?

ఈ ప్రశ్న అప్రస్తుతం కదూ. ఇంతకీ ఆనాటి కొత్త పాఠం ఏమిటో తెలుసా!

పాపం - పుణ్యం, మంచి - చెడు, స్వర్గం - నరకం గురించి. ఇవన్నీ శాశ్వతం కాదు. అవొక భ్రాంతి అన్నారు. వీటి భ్రమ మనిషిని కట్టిపడేసింది అన్నారు. ఆ భావనని సంకెళ్ళతో పోల్చారు. సంకెళ్ళు తెంచుకోవటం ఎంత కష్టమో ఈ భ్రాంతి

నుంచి బయట పడటమూ అంతే కష్టమన్న సంగతి ఆషామాషీ కథలా చెప్పారు. ఇది నిజం. కానీ ఈ మాటని నలుగురికీ చెప్పలేము. ఎందుకంటే, చెప్పినా విన గల శక్తి, అర్థం చేసుకొనగల శక్తి చాలా మందికి లేదన్నారు.

ఆధ్యాత్మిక రహస్యాలు విడమరచి చెప్పవచ్చు కాని వాటివల్ల ప్రభావితం కావటంపోయి అజ్ఞానాంధకారంలోనే కొట్టుమిట్టాడచ్చు అని హెచ్చరించారు.

ఇంకో అనర్థం పొంచి వుందన్నారు.

అది ఏమిటంటే బాబావారు పిల్లలకి చెప్పిన ఆధ్యాత్మిక మర్మాల గురించి నలుగురూ వంకర టింకరగా మాట్లాడుతారట. ఇందుకు విరుగుడు - సృష్టి నిజాలని సరిగ్గా, సక్రమంగా అర్థమయ్యేలా చెప్పాలి. ఇది దైవీ మానవుడికే సాధ్యం. అందరికీ కాదు.

ఆ రాత్రి, ఎప్పటిలా బాబావారికి ఆరతి పట్టారు.

బాబావారు ఉల్లాసంగా కన్పించారు. ఎనిమిదిన్నరకి బాబావారు ఓ మాట అన్నారు. ఇప్పుడే ఆరవ భూమికలోని పీర్ శరీరం వదిలిపెట్టాడు అని చెప్పారు.

ఆశ్చర్యం నుంచి మండలి తేరుకోకుండా మరోమాట అన్నారు. ఆ పీరు ఆఫ్రికావాసి. అతను శరీర త్యాగం చేస్తున్నపుడు నాకు షాక్ తగిలినట్లయింది అన్నారు. ఐదు - ఆరు భూమికల్లోని వ్యక్తి బాగ్దాద్ నగరంలో వున్నాడిప్పుడు అని వెల్లడించారు. నేను మెహెర్‌బాబా శిష్యుడినని సగర్వంగా చెప్తుంటాడట ఆ మహనీయుడు.

ఈజిప్టులో వో వలీ వున్నాడని బాబా శెలవిచ్చారు. అతనికి సర్వాధికారాలు శక్తులు ఉన్నాయి. ఐదో భూమికలో వున్నాడు కానీ బాబా ఎవరో తెలియదు అని చెప్పారు.

బాగ్దాద్ నగరవాసి, ఈజిప్టు దేశీయుడు ఇద్దరూ బాబా ఆజ్ఞ ప్రకారం విశ్వ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. కానీ ఒకరికి బాబావారు తెలుసు, మరొకరికి తమ విధాత మన మధ్యనే వున్న వైనం తెలీదు.

గమ్మత్తుగా లేదూ!.

# మౌన దినం - ఆంధ్రా రెస్టు హౌసు

2011 జూలై 10నాడు మౌన దినం సందర్భంగా మెహెర్‌బాద్‌లో ఆంధ్రా రెస్టు హౌసుకు విచ్చేయు బాబా ప్రేమికులకు వీలుగా తగిన ఏర్పాట్లు చేశామని కార్యదర్శి శ్రీ వై.ఎస్. రావు ఒక ప్రకటనలో తెలిపారు. జీవిత సభ్యులకు, వయస్సు రీత్యా పెద్దవారికి, అనారోగ్యంతో బాధ పడేవారికి ఆంధ్రా రెస్టు హౌసులో వసతి కల్పనలో అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నామని శ్రీ రావు తెలిపారు. కాగా ఆంధ్రా రెస్టు హౌసు అభివృద్ధికై బాబా ప్రేమికులు ఇతోధికంగా ఆర్థికంగా సహాయం అందించాలని ఆయన కోరారు.





# బాబా-నాకొక-వరం కావాలి

**హిందీ మూలం: 'దే ఇతనా వరదాన్ '-శ్రీ మధుసూదన్ అండ్ పార్టీ**

వరమొసంగు దేవా, మెహెర్ జీ.
ఈ వర మొసంగుమా
నిను ధ్యానింతును,
నిను భజియింతును,
వేరొక వరమడుగను బాబా. వ॥

చ॥ నీ నామమొసగుము నా మాటలలో
నీ కార్య మొసగుము నా చేతలలో
నా కవిత్వమున నీ గానముతో
నిను ముగ్ధునిగా చేతును బాబా వ॥

చ॥ తనవుకు మనసుకు కారణమీవే
జనన మరణములు నీ కారణమే
జీవన లక్ష్యము నీవే కాదా
మట్టి కుండలో ప్రాణుల మేము వ॥

చ॥ మాయా మోహ సంస్కార బాటలో
త్రోవ తప్పితిమి ఎన్నో జన్మలు
బంధ విముక్తుడ నెపుడు చేతువో
కరుణతో కృప చూప రావా బాబా వ॥

చ॥ ఏ మార్చి పోయిన నిను చేరవస్తే
సహకరించదీ చంచల మనస్సు
నీ నుండి నేనూ దూరమైననూ
మెహెరు ధ్యానము వదలను బాబా వ॥

**తెలుగు సేత: శ్రీ పి.ఎస్.కె. శర్మ**

**జ్ఞాపకార్థం**

# నీ బాధ్యతల్ని నీవు విస్మరించరాదు- బాబా

**- త్రినాథ్ రథో, విశాఖపట్నం**

యుగావతారి బాబా తన యిచ్చగా ఆరు సూత్రాల్లో తొలిసూత్రంగా పేర్కొన్న ప్రధానాంశము యిదే. మిగిలిన ఐదు అనుబందాలు క్రమముక్తి (బంధవిముక్తి) కి సాధనాలే. తన అనుసరులకే ఉద్దేశింపబడినదైనా యావత్మానవాళికి వర్తిస్తుంది. అవతారుని ఆగమనం ధర్మ సంరక్షార్థమే. భక్తి శ్రద్ధాసక్తులతో, బాబా జీవిత సంగ్రహాన్ని పారాయణచేస్తే కొన్ని అపూర్వమైన తీరుల్లో, ఆతని దివ్యసందేశాలు ఆయా సంఘటనల రూపేణా దర్శించవచ్చును. అదే అవతారునిలో ప్రత్యేకత. **"రామో విగ్రహవాన్ ధర్మః"** అనే వాల్మీకి ఉపోద్ఘాతములో విదితమౌతుంది. ఇట్టి నిశ్చయాత్మకమైన బుద్ధి, బాబా యందేర్పడిన క్షణమందే కరుణామయుని కృప, ఆతని వైభవాన్ని చాటిచెప్పే వైనము, సాధకుని అనుభవాల రూపేణా తీర్చి దిద్దుకుంటుంది. ఆతనిసేవలో సామాన్యులుకూడా మాన్యునిగా పరివర్తన కనువైన తీరులో జీవన సరళిరూపొందుట గమనార్హము. అప్పులను ఆస్తులుగా మార్చుటే నా వ్యాపారము, నేటి మాన్యుడొకప్పుడు సామాన్యుడే అంటూ భుజంతట్టారు. నిరుత్సాహం వద్దు. ఆనందంగానుండు. అదే నీ జన్మహక్కు అంటూ ఓదార్చారు. అట్టి అర్హతకు యోగ్యతకై అనువైన, ఆచరణ మార్గాన్ని వివరించారు. అందులో బ్రహ్మసూత్రాలకే పీఠికవంటి 'ప్రభుస్తుతి' (Universal Prayer) లో సుస్పష్టం చేసారు. ఉపనిషత్తులు వేదాలకు సారంవలే అవరోధాల్ని అరికట్టుటకై 'పశ్చాత్తాప ప్రార్థన రూపేనా సమకూర్చారు. సన్నిహితులకై అదనంగా బాబాయిచ్చగా ఆరుసూత్రాల్నిచ్చారు. అందులో మొదటిది 'నీ బాధ్యతల్ని విస్మరించరాదంటూ హెచ్చరించారు. ఇదే వాణి సందిగ్ధ క్షణంలో అర్జునునికి గీతా చార్యులు విన్పిస్తూ కర్తవ్య పాలనకు పురికొల్పారు.

బాధ్యతలు లేని హక్కులు పేలవమే. 'నీ' అనే జీవాత్మ బాధ్యత, పరమాత్మలో ఐక్యమైతే అదే నిజమైన 'నీవు' భగవదాంశ. దేహాత్మ భ్రాంతితో నేను నాది 'అనే ఉపాది గతమైన బాధ్యతలో బంధనము తప్పదు. బంధ రాహిత్యమే ముక్తి. అంటీ అంటకుండా తామరాకుపై నీటి బొట్టు మెసులుటే. ఆదారమాదేయ బేదాల్ని గుర్తించు మెసలుటే 'న, మః' నేను కాదు (అంతా నీవే) అనే సర్వసమర్పణే. అదే "నిజమైన బాధ్యత నిర్వహణ." జీవాత్మగా (ఆత్మయే పరమాత్మగా) ఇక దేహాత్మ భ్రాంతి కేవలం ఉపాధితో సాంగత్యం False self, real self తో సంధానమొనర్చుటే 'బాధ్యతగా మెసలుట'. అంటే తన ఉనికికి కారకులైన అవ్యక్త పరమాత్మ, వ్యక్తంగా పెంచి పెద్దచేసిన కన్నతండ్రి తల్లీ జ్ఞాన బోధ





చేసిన గురువు అందులకనువైన పరిసరాల్ని సమకూర్చిన సంఘము, మానవాళికి కృతజ్ఞతాపూర్వకంగా ప్రేమిస్తూ, సేవించుటలో ఈ రెండు బాధ్యతలు సమన్వయ విధానమే బాబాయిచ్చలో యిమిడి యుంది. మిగిలిన ఐదు సూత్రాలు ముక్తినొసంగుటకు తొలి దానికి అనుబంధాలే. అట్టి మర్మాన్ని అందించే కరుణామయులు బాబా-

ఇందులో రెండవది- బాధ్యతల్ని బాబా వరంగా స్వీకరించుటే బాబాకు కృతజ్ఞత. మూడవది, ద్వంద్వానుభవాలు , నీ ప్రగతికి బాటలుగా బాబా కృతమే. నాల్గవది - ఎట్టి పరిస్తితుల్లోనైనా అంతా బాబా యిచ్ఛగా భావిస్తూ, నిర్లిప్తతతో నిజాయితీతో మెలుగుటే. ఐదవది ఈశ్వరుని సర్వవ్యాపకత్వాని యదార్థ భావానుభూతితో, ప్రేమిస్తూ సేవించుటే. అరవది- ముక్తికి సోపానము. అనన్యచింతనతో సదా బాబా నామరూప వైభవాల్ని కీర్తిస్తూ, తుదిగడియలో అదే అభ్యాసమలవాటై బాబాను స్మరించుట సాధ్యమౌతుందంటూ, అందులకై మనసారా ఈ క్షణం నుండి యత్నించమనే హెచ్చరిక ప్రాధాన్యత తొలి సూత్రములో 'అంశం' బాధ్యతా నిర్వహణతో సమన్వయించారు.

లోకోభిన్నమని అన్నట్లు, ఎవరికి వారే అట్టి సత్సంప్రదాయాన్ని వారి కనువైనతీరులో పాటించవచ్చునంటు, మత మౌఢ్యంతో యిదే తీరంటు ఒకదానిని యితరులపై రుద్దుట నిషేదమన్నారు బాబా. భావ ప్రధానతే పెద్దపీట వేసారు. ఆడంబరము బడాయిని నీరసించారు. సంఖ్యాబలానికంటే అందని గుణానికే విలువనిచ్చారు. భగవంతునితో మానవుని సంధానపరచే ఏ మతమైన తనకు సమ్మతమే అన్నారు. తత్వాని చాటుటలో, తంతుల్ని పెంచుట బాబా ఆమోదించలేదు. అదనంగా తంతులు తత్వాన్ని చాటుటకై అనువైన పరిసరాలు, పరిచయాలు విశ్వాసము, నమ్మకం పెంపొందించుటకై ఏర్పడే తీరు తెన్నులు విధానాన్ని బాబా తూలనాడలేదు. ఒక్కమాటలో చెప్పాలంటే, బాబా జీవితమే చక్కని ఆధ్యాత్మిక శిక్షణకనువైన విధానాల సంపుటి. విమర్శలకు తానివ్వని 'ఆచరణీయమైన సలహాల్ని' అందించారు.

బాబా చెప్పనిదంటు ఏమిలేదు. నిండు అవగాహనతో మేల్కొల్పే విధానమే, హృదయాంతరాళంలో చోటు చేసుకునేటట్లు సోదాహరణలతో సుస్పష్టం చేశారు. ఆలోచనాపరులకు 'జ్ఞానమార్గం', కర్మలయందాసక్తికలవారికి నిష్కామ కర్మయోగం, ఋజువర్తనతో తాము తరిస్తు, తోటివారికి ఆదర్శనకునిగా నుంటు తరింపజేయుటకై 'రాజయోగము, సేవ్యసేనికా భావంతో సేవించుటపై మొగ్గుచూపేవారిని 'భక్తిమార్గము' వంటి ఆయా విధానాల్ని (యోగాల్ని భగవంతునితో కలసి ఉండుట) అందించారు. వాటిని ఎంతమేరకు స్వచ్ఛందంగా నిజాయితీతో పాటిస్తున్నామో వ్యక్తిగతంగా ఎవరికి వారే 'మనన నిధి- ధ్యాసల్తో (Self assessment ) తూచి, విలువకట్టుతే శ్రేయస్సన్నారు. ఐహికేచ్ఛలకే మొగ్గుచూపుతు, తీరిన కోర్కెలే తీరని కొర్కెలకు ఆజ్యంపోస్తునట్లు, అట్టి కోర్కె

అన్నది 'కోరకుండా' ఉండే కోర్కెనే కోరుకోమన్నారు. Desire desirelessness ఇది అసాధ్యమేనైనా మనోవాక్కాయకర్మలతో చిత్తశుద్ధితో, ఈశ్వరానుగ్రహమునకంకితమౌతు, తన (బాబా) యిచ్చను పాటించేవారు, ఎట్టి స్థితిలోనున్న ధన్యులే. తిరగలిలో నలిగిపోయే గింజలు, యిరుసుకు చుట్టున్న గాడిలో చేరితే భద్రతే. ముప్పులేదు. అదే బాబా రక్షణ.

ఈ పై అంశాల్ని నెలనెలా ఒక ఆదివారం, రోజంతా విశాఖపట్నం బాబా కేంద్రంలో 'గోష్టి' రూపేణా జరుగుతుంది. మే నెల గోష్టికి అంశం 'బాబాయిచ్ఛ' ను చర్చించిన సందర్భంలో తొలిపలుకు మలిపలుకు సమన్వయం చేస్తూ క్లుప్తంగా మీకు సమర్పిస్తున్నాను. ఇదొక మినీ సహవాసమే. సదవగాహన, ఇది అవతారయుగం. ఇప్పటికే దురదృష్టంగా కొన్ని అపశృతులు చోటు చేసుకుంటున్నాయి. వాటిని వివరించలేదు. కొందరికైనా అవి విదితమే. వాటిని 'అరికట్టే' బాధ్యత కూడా బాబాయిచ్ఛలో ఒక ప్రధానాంశంగా, బాబాకే అంకితమయ్యేవారు పాటించుట విధి కదా! ఆలోచించండి. అనేదే మా విజ్ఞప్తి యిందుమూలంగా అందరికి.

## అత్తాపూరు సహవాస్:

ఆదివారం 29.05.2011న హైదరాబాదు అత్తాపూరులో శ్రీ పరకాల లింగయ్య గారు తమ నూతన గృహ ప్రవేశం ఎటువంటి కర్మకాండలు లేకుండా బాబా భజనలు, ప్రార్ధనలతో చేశారు. ఉ॥ 8:00 గం॥ నుండి రాత్రి 8 గం॥ వరకు సహవాస్ కార్యక్రమం నిర్వహించారు.

శ్రీ మల్లిక్ & పార్టీ భజనలు చేసారు.

శ్రీ బి. రామక్రిష్ణయ్య, డా॥ చంద్రమాల, శ్రీ వెంకట్రావు, శ్రీమతి కె. వేణుకుమారి, శ్రీమతి జి. సుబ్బలక్ష్మి, శ్రీ నోరి హనుమంత రావు, శ్రీ ప్రసాద రాజు, తదితరులు అవతారుని సందేశాలపై ప్రసంగించారు.

## మిరియాలగూడ మెహెరామాయి వర్ధంతి:

20.05.1989న మెహెరామాయి బాబాలో ఐక్యమయిన రోజు.

ఆ సందర్భంగా 20.05.2011 శుక్రవారం బాబా సహవాస్ మిరియాలగూడ కేంద్రంలో శ్రీ గోపగాని. పెద నరసయ్య ఏర్పాటు చేశారు.

శ్రీ కేశవరావు & పార్టీ (నరసారావుపేట) భజనలు గానం చేశారు.

శ్రీమతి వేణుకుమారి, ఏలూరు, శ్రీ బి. రామక్రిష్ణయ్య, శ్రీ పి.యస్.కె. శర్మ, శ్రీ సీతారామస్వామి, శ్రీ గోపగాని పెద నరసయ్య ప్రభృతులు మెహెరామాయి గురించి ప్రసంగించారు.





# నూతన కార్యవర్గము

## విశాఖపట్నం బాబా సెంటర్

విశాఖపట్నం బాబా సెంటర్‌కు (2011 - 2012) నూతన కార్యవర్గమును ఎన్నుకోబడినట్లు కార్యదర్శి శ్రీ ఎన్.వి.యస్. రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆ వివరాలు-

| | |
|---|---|
| అధ్యక్షులు | - టి.డి.యస్. మూర్తి (0891- 2504043) |
| ఉపాధ్యక్షులు | - డా. పి. నికుంజ్ (93947 95209) |
| కార్యదర్శి | - ఎన్.వి.యస్.రామారావ్(94412 93317) |
| సహాయ కార్యదర్శి | - పి.వి.వి. ప్రసాదరావు (91336 66241) |
| కోశాధికారి | - టి.ఎ. నారాయణ ( 99664 27565) |
| ఆడిటర్ | - పి. సతీష్ (86862 53697) |

## తాడేపల్లిగూడెం, రామారావుపేట బాబా సెంటర్

తాడేపల్లిగూడెం, రామారావుపేట బాబాసెంటర్‌కు రాబోయే ఐదు సంవత్సరాలకుగాను (2011 - 2016) నూతన కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకోబడినట్లు అధ్యక్షులు డా. విజయసారధి ఒక ప్రకటనలో తెలిపారు.

ఆ వివరాలు-

| | |
|---|---|
| అధ్యక్షులు | - డా. వై. విజయసారధి |
| ఉపాధ్యక్షులు | - జి. జగన్మోహన రావు |
| ఉపాధ్యక్షులు | - శ్రీమతి ఎ. అనూరాధ |
| కార్యదర్శి | - డా. కె. నారాయణ రావు |
| సహాయ కార్యదర్శి | - కె.వి. సత్యనారాయణ మూర్తి |
| సహాయ కార్యదర్శి | - డి. వీరభద్రం |
| కోశాధికారి | - వుద్దగిరి సత్యనారాయణ మూర్తి |
| సమన్వయ కర్త | - తీగల గంగాధర్ |

*** My silence must break, there is no escape for it. I shall not lay down my body until I have given the Word to the world. -MEHER BABA**

# నూతన కార్యవర్గం

## విజయనగరం బాబా సెంటర్

విజయనగరం బాబా సెంటర్‌కు నూతన కార్యవర్గం 2011-12 గాను ఎన్నికలు శ్రీ చాగంటి అఘోరపతి, శ్రీ సి.వై.చింతామణి గారి ఆధ్వర్యంలో జరిగాయి.

| | |
|---|---|
| గౌరవాధ్యక్షులు | - శ్రీ చాగంటి అఘోరపతి |
| అధ్యక్షులు | - ఎన్. వెంకట నాయుడు |
| ఉపాధ్యక్షులు | - యం. శ్రీనివాస కుమార్ |
| ఉపాధ్యక్షులు | - శ్రీమతి యస్. జగదాంబ |
| కార్యదర్శి | - కొల్లి రామారావ్ |
| సహాయ కార్యదర్శి | - కె.వి.రమణ మూర్తి |
| సహాయ కార్యదర్శి | - శ్రీమతి యస్. అనసూయమ్మ |
| కోశాధికారి | - యం. ప్రకాశరావు |

## రామాయంపేట, నిజామాబాద్ జిల్లా

| | |
|---|---|
| అధ్యక్షులు | - మెహెర్‌బాబా |
| ఉపాధ్యక్షులు | - వడ్ల భాగయ్య |
| సహాధ్యక్షులు | - సంగెపు రాజేశ్వర్ |
| ప్రధాన కార్యదర్శి | - కె. రాజేశ్వర్ |
| సహాయ కార్యదర్శి | - ఎ. తిరుమల రెడ్డి |
| కోశాధికారి | - కె. రమేష్ |
| సమన్వయ కర్త | - తీగల గంగాధర్ |
| గౌ. సలహాదారు | - చిన్న సాయన్న, గ్రామ సర్పంచ్. |

## రేవడి కేంద్రం 4వ వార్షికోత్సవం

విశాఖ జిల్లా రేవడి కేంద్రం 4వ వార్షికోత్సవం 2011 మే 22 ఆదివారం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల దాకా నిర్వహిస్తున్నట్లు ఆహ్వానం శ్రీమతి మంత్రిప్రగడ బాల సరస్వతి, సత్య బాపిరాజు పంపారు.

**THINGS THAT ARE REAL ARE ALWAYS GIVEN AND RECEIVED IN SILENCE - MEHER BABA**





# మెహెర్‌నాథ్ కల్చూరీ పర్యటన...

**కరీంనగర్, సిరిసిల్లా , తెట్టెకుంట బాబా సెంటర్లలో మెహెర్‌నాథ్ కల్చూరీ, ఆయన భార్య రాజశ్రీ కల్చూరీ జూన్ 4,5 తేదీలలో పర్యటించారు.** జూన్ 4 న సిరిసిల్ల బాబా సెంటర్ 28వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే, అదే రోజు సాయంత్రం 6 నుండి 9 గంటల వరకూ కరీంనగర్‌లోని సాయినగర్ బాబా సెంటర్‌లో ఏర్పాటు చేసిన సత్సంగ్ కార్యక్రమంలో కూడా మెహెర్‌నాథ్, ఆయన భార్య శ్రీమతి రాజశ్రీ కల్చూరీ పాల్గొని అవతారుని సందేశాలపై ప్రసంగించారు. అనంతరం, జూన్ 5, ఉదయం 7 గంటల నుండి 5 దాకా తెట్టెకుంట అగ్రహారంలోని బాబా సెంటర్ 9వ వార్షికోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన ప్రేమిక సహవాస్ కార్యక్రమంలోనూ ఆయన పాల్గొని ప్రసంగించారు. మెహెర్‌నాథ్ తన ప్రసంగములలో అవతారుడు తన ప్రేమికులకు వారి శ్వాస కన్నా దగ్గరగా వున్నానని ప్రకటించారన్నారు. అనుక్షణం ఆయన ధ్యాసలో గడపమని హితవు పలికారు. అవతారునికి అవగతం కాని విషయం ఏమీ లేదని స్పష్టం చేస్తూ, 1950వ దశకంలో మెహెరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఒక పెద్ద సహవాస్ గురించి ప్రస్తావించారు. ఈ విషయాలు గుర్తుచేస్తూ, బాబా భక్తులు అనేకమంది ఈ సహవాస్‌కు హాజరయ్యారన్నారు. అంతక్రితం రోజున రాత్రిపూట మెహెరాబాద్‌లో పెద్ద వాన కురిసింది. మెహెరాబాద్‌లో ఎక్కడ చూసినా బురద బురదగా వుంది. చికాకుగా వుంది. ఇదిలావుంటే, సహవాస్ సమయానికి మెహెర్‌బాబా ఠంచనుగా కారు దిగారు. బాబా అలా కారులో రావడం చూసి బాబా ప్రేమికుడొకరు, "మేమేమో ఇలా ఈ బురద నేలపై అవస్థలు పడుతున్నాం. మెహెర్‌బాబా చక్కగా నీట్‌గా కారులో దిగారు. మన అవస్థలు ఆయనకేల? అన్నట్లు", సదరు బాబా ప్రేమికుడు యధాలాపంగా మనస్సులోనే అనుకున్నాడు. దాదాపు అదే సమయంలో కారు దిగిన మెహెరుడు సహవాస్ జరిగే వేదిక దగ్గరకు వెళ్ళకుండా, సహవాస్‌కై ఏర్పాట్లు ఎలా వున్నాయో పర్యవేక్షించేందు కోసం అన్నట్లు తడిసిన బురద నేలపైనే నడుచుకుంటూ ఆ ప్రాంతమంతా కలియతిరిగారు. బాబా పాదాలు బురదమయమయ్యాయి. ఆ దరిమిలా తన వల్ల కదా ఇదంతా జరిగిందని ఆ ప్రేమికుడు బాబా పాదాలపైపడి క్షమించమన్నాడని మెహెర్‌నాథ్ చెప్పారు. మెహెరునికి తెలియనిది ఏముందని ప్రశ్నించారు. అవతారుని సాంగత్యంలో జరిగిన ఇలాంటి చిన్ని చిన్ని సంఘటనలు వివరిస్తూ మెహెర్‌నాథ్ ఆహుతులైన బాబా ప్రేమికుల మనస్సులు దోచుకున్నారు. ఈ సహవాస్ కార్యక్రమంలో బాబా ప్రేమికులు శ్రీ రామకృష్ణయ్య, శ్రీ రాజమల్లయ్య, శ్రీ దుగ్యాల ప్రభాకర్, శ్రీ ఎన్. నరసింహారావు, శ్రీ విజయసారధి, శ్రీ ప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

**-సంచారి.**

**కొత్త పుస్తకాలు:**

శ్రీ సామల రాజమల్లయ్య అనువదించిన **కేవలమున్నదీవె!** చిరు పుస్తకాన్ని ఇటీవల శ్రీ మెహెర్‌నాధ్ కల్చురి సిరిసిల్లలో ఆవిష్కరించారు. బాబా ట్రస్టు చైర్మన్ శ్రీ భావు కల్చురి ఇంగ్లీషులో రాసిన **(YOU ALONE EXIST)** ప్రార్ధనా గీతాన్ని తెలుగులో ఛందోబద్ధంగా పద్య రూపకంగా శ్రీ రాజమల్లయ్య అనువదించారు. సృష్టిలోని సకల చరాచర వస్తు సముదాయమందు సర్వాంతర్యామిగా వున్నది భగవంతుడొకడను అద్వైత సారాన్ని ఈ ప్రార్ధనా గీతం అందిస్తోంది. ఈ ప్రార్ధనా గీతాన్ని మొదట శ్రీ నూతికట్టు కోటయ్య, కాకినాడ తెలుగులో గేయ రూపకంగా రాసి ప్రచురించారు. చొక్కా జేబులో పెట్టుకొనే సైజులో కేవలమున్నదీవె! చిరు పుస్తకాన్ని శ్రీ సామల ప్రచురించారు. పుస్తకం వెల: అమూల్యమనే చెప్పాలి.

**ప్రాప్తిస్థానం:** సామల రాజమల్లయ్య, మెహెర్ నివాస్, డోర్.నెం: 12-5-35, గోపాల్ నగర్, సిరిసిల్ల - 505 301, కరీంనగర్ జిల్లా, సెల్: 92900 88560.

## మౌన ప్రస్థానంలో అవసానం

బండవరం రంగనాధస్వామి రచించిన మౌన ప్రస్థానంలో అవసానం (కవితా సంపుటి)ని పంపారు. ఇప్పటికే సుమారు ఓ డజను గ్రంధాలకు పైగా రచించిన శ్రీ బండవరం, మౌన ప్రస్థానంగా, తన మనస్సులోని మాటలను కవితాగానంగా గ్రంధస్థం చేశారు.

2011 ఏప్రిల్ 5న 66వ ఏట ప్రవేశించిన బండవరం తన స్మృతిపధంలోని అనేక విషయాలను చక్కని భాషలో వివరించారు. వీలుచిక్కితే ప్రతిఒక్కరూ చదివితీరాలి. పుస్తకం వెల అమూల్యమే.

**ప్రాప్తిస్థానం:** డోర్ నం. 7-141, మెహెర్ వీది, మెయిన్ రోడ్, వాటర్ ట్యాంక్ మెయిన్ రోడ్, మంచిర్యాల-504 208, అదిలాబాద్. సెల్: 9849922141.

## చల్లపల్లిలో ప్రేమిక సమ్మేళనం

ఏప్రిల్ 17న చల్లపల్లి బాబా సెంటర్‌లో రాష్ట్ర స్థాయి ప్రేమిక సమ్మేళనం ఘనంగా జరిగింది. మెహెరాబాద్ నుండి బాబా ప్రేమికులు శ్రీ రమేష్ జంగ్లీ, శ్రీ అన్నా ఖండాలే మెహెర్‌బాబా ప్రేమ సందేశాల్ని చక్కగా వివరించారు. అవతారుడిని కీర్తిస్తూ భజనలు, నృత్యాలు, పురవీధుల గుండా నగర సంకీర్తన అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు బాబా ప్రేమికులు అవతారుని సందేశాలపై ప్రసంగించారని, సెంటర్ అధ్యక్షులు శ్రీ చుండూరి నాగేశ్వరరావు, కార్యదర్శి శ్రీ రమణారావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని పలు బాబా సెంటర్ల నుండి పెద్ద సంఖ్యలో బాబా ప్రేమికులు విచ్చేసారని వారు తెలిపారు.





# బాబా పనికి విఘ్నాలు వుండవు

**- ఆర్. రామచంద్రరావు, చింతల్**



1962 సం. ప్రాక్ పశ్చిమ సమావేశానికి ఇరాన్ దేశము నుండి నలుగురు బాబా ప్రేమికులు వచ్చారు. అందులో ముగ్గురు అన్నదమ్ములు పూణేలో వైభవంగా జరిగిన ఆ మహాసమ్మేళనం చూసి, అవతార్ మెహెర్ బాబా సత్య ప్రేమ సందేశాలను వారి దేశంలో వ్యాప్తి చేయాలని నిశ్చయించుకున్నారు.

ఇరాన్ దేశంలో అందరూ మహ్మదీయులు కదా! వారు దేవుడు మానవ రూపంలో వచ్చాడంటే వారి మత సిద్ధాంతాలకు విరుద్ధం. ఇరాన్ తిరిగి వెళ్ళిన తరువాత బాబా ప్రసంగాలు, ఆయన సూక్తులు కొన్ని సేకరించి పర్షియన్ భాషలోకి తర్జుమా చేయించారు. అది ఒక పుస్తక రూపంగా ముద్రించి దానిని విరివిగా పంచిపెట్టాలని ప్రయత్నించారు. ఈ పుస్తకం ప్రింటు చేయడానికి ప్రెస్సు వారెవరూ ముందుకు రాలేదు. టెహరాన్‌లో అన్ని ప్రెస్సులలోనూ అడిగారు. ఎవరూ ఆ పని మాకొద్దంటే మాకొద్దన్నారు. ఎలాగయితేనేం తమ స్నేహితుడు వున్న ఒక ప్రెస్సులో రహస్యంగా రాత్రి పూట ఈ ప్రింటింగ్ పని చేయడానికి ఒప్పుకున్నారు. ఎలాగో మొత్తానికి పుస్తకం ప్రింటు అయ్యింది. ఐతే, ఎలా జరిగిందో తెలియదు కానీ, ఈ పుస్తకాన్ని ఎవరు వేయించారని వారు దర్యాప్తు చేయించటం మొదలుపెట్టారు. ప్రెస్సు పేరు ఎక్కడా లేదు కాని ప్రచురణకర్త పేరు బాబా ప్రేమికుని పేరు ప్రచురణలో వుండింది. దాంతో అతనిని పోలీసులు పోలీసు స్టేషనుకు తీసుకొని వెళ్ళారు. పోలీసులు ఈ పుస్తకము ప్రింటింగ్ చేయించిన వైనం అడిగి తెలుసుకుని, తిరిగి రేపు పోలీసు స్టేషనుకు రమ్మనమని ఆదేశించారు. మీరు చేసిన పని నేరంగా పరిగణించాల్సివస్తుందని పోలీసులు చెప్పారు.

మరునాడు ఆ బాబా ప్రేమికుడు పోలీసు అధికారులు చెప్పిన సమయానికి వెళ్ళాడు. కాని ఆ సమయానికి అందరూ కంగారుగా వారికేదో ముఖ్యమైన పనిలో వున్నట్లుగా కనిపించారు. ప్రక్కనున్న వాళ్ళని కనుక్కునేసరికి ఇరాన్ మాజీ ప్రధానిని ఎవరో హత్య చేశారని తెలిసింది. కొంతసేపు వుండి ఇతడిని మళ్ళీ రమ్మనమని ఆదేశించిన అధికారితో తాను హాజరయినట్లు కబురు పంపాడు. వారి హడావిడులలో ఈతని మాటలు ఎవరూ ఖాతరు చేయలేదు. మరో రెండుమార్లు తన రాక గురించి హెచ్చరించాడు. ఏమిటయ్యా ? ఎవరు రమ్మన్నారు నిన్ను ? వెళ్ళు.. వెళ్ళు... మేము క్షణం తీరిక లేకున్నాం. మధ్యలో నీవొకడివి అని విసుక్కొని వెళ్ళిపొమ్మన్నారు.

బాబా కార్యం నిర్విఘ్నంగా కొనసాగింది అని ప్రత్యేకంగా పేర్కొనాలా?

*(గత సంచిక తరువాయి)*

# బాటసారులు

అక్కడ నుంచి మళ్ళీ కొద్ది వారాలపాటు మెహెరాబాద్ తిరిగి వచ్చి మస్తు ఆశ్రమంలోని పనులు చూస్తూ ఉండి జూలై నెలలో రాంచి వెళ్ళి అక్కడ మూడు వారాలున్నారు. రామ్‌షీష్, ఫూల్‌వాలా వీరిద్దరు తప్ప మిగతా మస్తులంతా రాంచీకీ తీసికొని వెళ్ళబడి యుండుటచే రాంచీ ఆశ్రమం మెహెరాబాద్ ఆశ్రమంలో ఒక రంగం అనే చెప్పాలి.

రాంచిలో ఇప్పుడొక ముఖ్యమైన సంగతి జరిగింది. ఆరవ భూమికలోని గొప్ప జలాలీ మస్తు ఆయిన కరీంబాబాను రాంచీ తీసుకొనివచ్చేరు. అందుచేత జూలై నెలాఖరుకి బాబా ఇతరులతో సహా రాంచి నుంచి మెహెరాబాద్‌కి వస్తుంటే కరీంబాబా కూడా వచ్చేడు. కరీంబాబా ఇక్కడ చాలాకాలం కొన్ని నెలలపాటే ఉంటాడేమోనని మండలివారంతా అనుకున్నారు. అందుకనే రెండువారాల్లోనే బాబా అతనిని కలకత్తా తిరిగి పంపించేసే సరికి అందరూ చాలా ఆశ్చర్యపోయారు.

## 5. రాంచి (జూలై 1940)

కలకత్తానుంచి కరీంబాబా అనే గొప్ప జలాలీమస్తు బాబాతో నివసించుటకు ఇక్కడికి తీసుకరాబడెను గనుక బాబా మస్తు కార్యముల చరిత్రలో ఈ చిన్న ఆశ్రమానికి ప్రాముఖ్యత కలిగింది. రాంచి సముద్ర మట్టానికి 2000 అడుగుల ఎత్తునఉన్న రాతి ప్రదేశం మీద ఉన్నది. పచ్చలవలె మెరిసే వరిచేలు, గొప్ప గుంపులగా ఉన్న చెట్లు అక్కడక్కడ కనిపించే పెద్దపెద్ద రాతి గుట్టలు కనిపిస్తాయి అక్కడ. బాబా బస కోసం తీసుకున్న ఇల్లు అది ఒక రాణీ గృహం అయినా ఊళ్ళోనూ కాకుండా బయటా కాకుండా మధ్యలో ఒకానొక మారు మూలలో ఉన్న స్థలంలో ఉంది. దాని ముందు ఒక రోడ్డు ఉంది. వెనుక తోట చివర ఒక వరి పొలం చివర ఉన్న దుబ్బులు ఉన్నాయి. తోటకి ఒక ప్రక్కన నూరడుగుల ఎత్తున ఒక నున్నటి పెద్ద రాయి ఉన్నది. దానివలన మామూలుగా ఉండే దృశ్యానికి ఒక వింత అసాధారణంగా కలిగింది. ఆ యిల్లు ఎఱ్ఱటి ఇటుకలతో కట్టినదే. మండలివారు మస్తులు ఇంక వేరేస్థలం లేక తోటలో ఒక మూలలో ఉన్న చిన్న గదులలో సర్దుకున్నారు. రాంచి ఆశ్రమంలో నలుగురే మస్తులుండేవారు. అందులో ముగ్గురు మెహెరాబాద్ నుంచి తీసికొని రాబడినవారే. మొట్ట మొదట నిరుపమానమైన చట్టిబాబాను చెప్పాలి. ఆ వృద్ధుడు మస్తులలోకి శిరోభూషణం వంటివాడు. ఇతని పూర్తి వివరణ ఇదివరలోనే ఇచ్చేము. ఇతడుకాక షరియత్‌ఖాన్, మహమ్మదు ఉన్నారు. షరియత్‌ఖానుతో సందేహం లేకుండా ఒకటి రెండు గంటల వరకూ సరదాగానే ఉంటుంది కాని తరవాత మట్టుకు తలనెప్పి వస్తుంది సుమా. అతడు అస్తమానమూ వసపిట్టలా వాగుతుంటాడు. ఆ వాగుడుకేమీ అర్ధం ఉండదు. విసుకెత్తినప్పుడు నాట్యం చేస్తాడు. పాట కూడా పాడతాడు. ఆ పాడడంలో పాడిందే పాడి అదే రాగం అదే వరస అదే పాట మళ్ళీ మళ్ళీ





పాడుతుంటాడు. ఈ ధ్వని చాలక మహమ్మదు షరియత్ ఖాన్ పాటను అపశృతితోటి అపశబ్దాలతోటి అనుసరిస్తాడు. వీళ్ళిద్దరి గొడవతోటి ఆ ప్రదేశం అంతా బాబా మండలి మస్తులు అంతావుంటూన్న ఏడుగదులూ ఓ గోడనించి ఇంకో గోడకి ప్రతిధ్వనిస్తూ ఉంటుంది.

రాంచి ఆశ్రమంలో ప్రధానమైనవాడు కరీంబాబా అని ఇదివరకే చెప్పేను. ఈ జలాలీ మస్తు వివరాలన్నీ రెండో అధ్యాయంలో వ్రాయబడ్డాయి. ఒక్కమాట మాత్రం చెపితేచాలు. భగవచ్చింత నోన్మత్తులలో బాబా సాంగత్యం కొరకు తీసుకుని రాబడిన మస్తులలో ఇతను మాంచి ఠీవి గల రాజు లాంటివాడు.

ఈ స్వల్ప ఉదంతం వ్రాయడంలో రాంచి ఆశ్రమం అంటే నాకు అయిష్టత కలిగినట్లు కనిపించి ఉండవచ్చు. అసలు అది మస్తుల ఆశ్రమం అనడంలోనే బాబా ఉద్దేశాలని నేను ఎక్కువచేసి చెప్పానేమో. నిజంగా అక్కడ ఒక విస్తారమైన మస్తు ఆశ్రమం స్థాపించాలనే ఉద్దేశం బాబా యొక్క కార్య ప్రణాళిక ప్రకారం కనిపించదు. కాని ఆ వైపుకి బాబా వెడుతూ కొంత మంది మస్తులని తనతో తీసుకెళ్ళినట్లు మాత్రమే కనబడుతుంది. రాంచిలో ఆయన ఉన్నది మూడు వారాలు మాత్రమే. అందుకని మస్తుల కొరకు అట్టే బహుళమైన ఏర్పాట్లు చేయిద్దామనే అభిప్రాయం లేకపోవడం సహజమే.

ఇదివరకు చెప్పినట్లు కరీంబాబా వల్లనే దానికి ప్రాముఖ్యత కలిగింది. ఈ ఒక్క కారణం వల్లనే ఇంతకన్నా పెద్దవి శాశ్వతమైనవి అయిన ఇతర సంస్థలతోపాటు దీనినికూడా చేర్చి చెప్పడానికి దీనికి అర్హత కలిగింది.

## 6. మహాబలేశ్వర్ (డిసెంబరు 1946, జనవరి 1947)

1946 ఏప్రిల్‌లో ప్రారంభించిన తమ ఏకాంత వాసమును అక్టోబరు ప్రాంతంలో విరమించుటకు బాబా తుది ప్రయత్నములు చేయుచున్నారు. మహాబలేశ్వర్‌లో పెద్దయిల్లొకటి తీసుకున్నారు. ఆ వూరు పడమటి కనుమల శిఖరముపై సముద్రము కంటే 4500 అడుగుల ఎత్తు మీద ఉన్నది. పొట్టిగా గుబురుగా పెరిగిన కరక వృక్షాల మధ్య ఉంది. వంకర టింకరగా ఆ చెట్లను చుట్టుకుని ఉన్న సన్నని లతలు, నున్నగా మెరుస్తూ ఉన్న ఆ చెట్ల ఆకులు, దక్షిణంగా చూస్తే పర్వతాలు అంతస్తులవలే ఒకదాని వెనుక ఒకటి, వాటివెనుక నీలాకాశం ఇవన్నీ ఆ పరిసరములను రమణీయంగా చేస్తున్నాయి.

**– సశేషం**

**2006 మే లో ప్రారంభించిన ఈ శీర్షిక మరో రెండు నెలలలో ముగియనుంది. అమూల్యమైన, అలభ్యంగా వున్న మరో గ్రంథాన్ని ధారావాహిక సీరియల్‌గా ప్రచురించేందుకు తగిన సూచనలు మీ నుండి ఆశిస్తున్నాం. – ఎడిటర్**

# ప్రభుస్తుతి

## ప్రభుస్తుతి

ఓ పర్వర్దిగార్,
సర్వపోషకా! సర్వ రక్షకా!
నీవు ఆదియును
అంతమును లేని వాడవు,
అద్వయుడవు,
నిరుపమానుడవు,
నీ ప్రమాణమెవ్వరును
ఎరుంగనేరరు
నీవు వర్ణము,
నామము,
రూపము,
గుణములు లేని వాడవు.
నీవు అపరిమితుడవు
గంభీరుడవు,
ఊహాతీతుడవు,
భావనాతీతుడవు,
శాశ్వతుడవు
నాశము లేని వాడవు.
నీవు అవిభాజ్యుడవు,
దివ్యచక్షువులతో గాని
నిన్నెవరును చూడజాలరు
నీవు ఎల్లప్పుడు నుంటివి,
నీవు ఎల్లప్పుడు నున్నావు
నీవు ఎల్లప్పుడు నుందువు
నీవు అంతటను గలవు,
నీవు అన్నింట నున్నావు.
మరి నీవు అంతటికి
అన్నింటికి
ఆవలనుందువు.
నీవు ఆకాశమును గలవు
పాతాళమున గలవు
నీవు వ్యక్తుడవు
అవ్యక్తుడవు,
అన్ని భూమికలందున్నావు,
అన్ని భూమికల కతీతుడవు.
నీవు మూడు
లోకాలలోనున్నావు
ముల్లోకాల కావలగూడ నున్నావు.
నీవు అగోచరుడవు,
స్వతంత్రుడవు.
నీవు సృష్టికర్తవు,
ప్రభువులకు ప్రభుడవు,
అందరి మనస్సులను
హృదయములను
ఎరిగిన వాడవు,
నీవు సర్వశక్తిమంతుడవు,
సర్వవ్యాపివి,
నీవే అనంతజ్ఞానము,
అనంత శక్తియు,
అనంత ఆనందమును.
నీవు జ్ఞానసాగరుడవు,
సర్వజ్ఞుడవు,
అనంత జ్ఞానివి,
త్రికాల వేదివి,
జ్ఞానమే నీవు,
నీవు సర్వదయాళుడవు,
నిత్య శుభంకరుడవు,
నీవు ఆత్మలకెల్ల నాత్మవు
అనంతగుణ విశిష్టుడవు,
నీవు సత్య, జ్ఞాన
ఆనందముల
త్రిమూర్తివి,
నీవే సత్యమునకు
మూలము,
ప్రేమ మహాసాగరుడవు,
నీవు పురాణ పురుషుడవు,
సర్వోత్తముడవు,
నీవు ప్రభుడవు,
పరమేశ్వరుడవు,
నీవు పరుడవు,
పరాత్పరుడవు,
నీవు పరబ్రహ్మవు,
అల్లాహ్,
ఇలాహీ,
యజ్‌దాన్,
అహురమజ్ దా,
ప్రియతముడైన
భగవంతుడవు,
నీవు 'ఈజద్' అనబడు
ఏకైక పూజ్యుడవు.





# పశ్చాత్తాప ప్రార్థన

**ఓం పరబ్రహ్మ - పరమాత్మా**
**యా - యాజ్‌దాన్**
**లా ఇలాహ్ ఇల్లిల్లాహ్**
**ఓ గాడ్ ఫాదర్ ఇన్ హెవెన్**
**ప**రమ దయానిధివగు ఓ ఈశ్వరా!
మా పాపములన్నిటికిని
మేము పశ్చాత్తాప పడుచున్నాము
అసత్యము, అధర్మము,
అపవిత్రమును అగు
మా ప్రతి తలంపునకును,
పశ్చాత్తాప పడుచున్నాము.
పలికి యుండరాని పలికిన
ప్రతి మాటకును,
చేసి యుండరాని చేసిన
ప్రతి చేతకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
స్వార్థముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని, ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
ద్వేషముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ ముఖ్యంగా,
కామముతో కూడిన
మా ప్రతి తలంపునకును
కామ ప్రేరితమగు
మా ప్రతి చేతకును
పలికిన ప్రతి అనృతమునకును,
సమస్త కపటవర్తనమునకును,
ఆడి తప్పిన
ప్రతి వాగ్దానమునకును,
సమస్త పరనిందలకు,
పరోక్ష నిందలకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ, ముఖ్యముగా కూడా,
పరులకు నాశన మొనగూర్చునట్టి
మేము చేసిన ప్రతి పనికిని,
ఇతరులకు బాధ కలుగజేసినట్లు
మేమాడిన ప్రతి మాటకును,
చేసిన ప్రతి చేతకును,
ఇతరులకు బాధ కలుగవలెనని
మేము కోరిన ప్రతి కోర్కెకును,
మిక్కిలి పశ్చాత్తాపపడుచున్నాము.
నీ యొక్క అపార దయతో ఓ ఈశ్వరా!
మేము చేసిన
ఈ పాపములన్నిటిని
క్షమింప వేడుకొనుచున్నాము.
తలపులలో కాని, మాటలలో కాని
చేతలలో కాని
నీ ఇచ్ఛానుసారము నడుచుకొన జాలక
నిరంతరము విఫలులమగుచున్న
మమ్ములనందరిని క్షమింప
వేడుకొనుచున్నాము.

# మండలి ప్రార్థన

ప్రియ దైవమా!

నిన్ను అధికాధికముగా ప్రేమించునట్లును, ఇంకను అధికముగా నీతో ఐక్యమగునంతటి అర్హతగల వారమగునంతవరకును నిన్నింకను అధికముగ ప్రేమించునటుల మాకందరకు సహాయము చేయుము.

మరియు చిట్టచివరి వరకు బాబా కొంగును దృఢముగా పట్టుకొని ఉండుటకై మాకందరకు సహాయము చేయుము.